Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 82 పేజీలు 8 వెల : 5 గురువారం 25 సెప్టెంబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను



ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



## బ్రహ్మోత్సవాలకు వెళుతున్నారా..

భక్తులకు తాగునీరు, పార్కింగ్, వాష్‌రూమ్ వసతులు బాటు కల్పించాలంటున్నారు. ఒకవేళ ఎవరైనా అమర్యాదగా ప్రవర్తించినా, అధికంగా వసూలు చేసినా కమాండ్ కంట్రోల్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. తిరుమలకు వెళ్లే జీపులు, ట్యాక్సీల్లో వెళ్లే ప్రయాణికుల నుంచి పెద్దకు రూ.110, పిల్లలకు రూ.60 ఛార్జీగా నిర్ణయించారు.



# పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌కు హాజరు

**విజయవాడలో ఉపరాష్ట్రపతి పర్యటన**

**ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్, చంద్రబాబు తదితరులు**

**ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న రాధాకృష్ణన్**

**ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ అంటూ కితాబు**

**తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్‌' అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు.**

విజయవాడ: తొలిసారి విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మంత్రి పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బోర్ర గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ–సభ్యులను, మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచరం పొందారు. తరువాత అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. తరవాత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ–.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్‌' అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు.



2లో..

## అమరావతిపై వైకాపా కుట్రలు

**మూడు రాజధానుల పేరిట ముక్కలు**

**వారి విధ్వంసాన్ని సరిచేస్తున్నా**

**త్వరగా..వేగంగా పునర్నిర్మాణ పనులు**

**అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నారాయణ**



## బంగాళాఖాతంలో అల్పపీడనం

**కోస్తాంధ్రకు వర్షసూచన**

విశాఖపట్నం: ఉత్తర ఒడిశా, వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడనం మరింతగా ప్రభావం చూపనుంది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, గురువారం ఉత్తర మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది 26న బలపడుతూ వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ వాయుగుండం 27వ తేదీన దక్షిణ ఒడిశా – ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరం మధ్య ప్రాంతాన్ని దాటే సూచనలు ఉన్నాయని అధికారులు తెలిపారు.పశ్చిమ బెంగాల్ ఉపరితల ఆవర్తనం నుండి ద్రోణి దక్షిణ ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఉత్తర అంతర కర్ణాటక మీదుగా దక్షిణ ఇంటీ–రియర్ కర్ణాటక వరకు విస్తరించి ఉంది.



# ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై దృష్టి

**మత్స్యకారులు,అధికారులు,నేతలతో కమిటీ**

**అసెంబ్లీ కారణంగా ఇప్పుడే రాలేపోతున్నా**

**డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి**

అమరావతి: ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికిగాను ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, నాయకులతో కమిటీ ఏర్పాటు– చేస్తామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని అన్నారు. మత్స్యకార కుటుంబాల కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా ... నేరుగా అక్కడికి రాలేకపోతున్నానని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కారం అన్వేషించాలని ఆదేశించానని పవన్ తెలిపారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు– ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటు–న్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలను. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేక పోతున్నాను. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నాను. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించాను. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీస్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించాం. సమస్యల పరిష్కారంతోపాటు– జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ– దృష్టిపెడుతుంది. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుంది. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ– సిద్ధం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు.



2లో..

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

**మిగతావేవీ అత్యసవరంగా పరిగణించం**

**సుప్రీం కోర్టు స్పష్టీకరణ**



2లో..

## బిజెపి క్రమంగా బలపడుతోంది

**అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం**

**జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం**

**పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**



2లో..

## హిందూపూరంలో చేనేతలకు భరోసా

**ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ**

**స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ మంజూరు**

**ఎమ్మెల్యే బాలకృష్ణతో కలసి సమీక్షించిన మంత్రి సవిత**

## మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

**రూ 525.36 కోట్ల వ్యయంతో పనులు**

**ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి**



2లో..

మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు-లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు-బట్టలతో రోడ్డున పడుతున్నాయి.



2లో..

## గ్రూప్-1 విజేతలకు ఊరట

**పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే**

**సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం**

**అక్టోబర్ 16కు విచారణ వాయిదా**

## బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు



2లో..

బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు.

**అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు**

**నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి**

**ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు**

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే**

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు



**న్యూఢిల్లీ:** అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీ-సు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

## బిజెపి క్రమంగా బలపడుతోంది



హైదరాబాద్: తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్

మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొరకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు- చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు. ఆఫీస్ బేరర్లు హైదరాబాద్‌ను వదిలి గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్రం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలను ఆపొద్దని, వాటిలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కిషన్ రెడ్డి నాయకత్వంలో వంద శాతం బీజేపీ గెలుస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆట చేతగాక కిషన్ రెడ్డిపై మాట్లాడుతున్నారని విమర్శించారు.

## ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం వద్దే ఉండాలి

అమరావతి: ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం చేతిలో ఉంటేనే న్యాయం జరుగు తుందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.. మండలిలో విపక్షనేత మాట్లాడుతూ..పీపీపీ మోడ్ లో పెట్టిన కళాశాలలు ఫెయిల్ అయ్యాయని.. ప్రభుత్వం ఆధ్వర్యంలో కళాశాలలకు ఉండే బాధ్యత ప్రైవేటీకరణ జరిగితే ఉండవన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే చరిత్రహీనులుగా మిగులుతామని ఫైర్ అయ్యారు. తాము ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం కాదని.. కానీ విద్య, వైద్యం ప్రైవేట్ విధానానికి వ్యతిరేకమన్నారు.. వీటితో వ్యాపారం చేయాలని ఎవరైనా చూసినా వదిలి పెట్టమన్నారు. తాము ప్రజల మద్దతుతో అధికారంలోకి వస్తామని.. అప్పుడు వాళ్ళ సంగతి చూస్తామన్నారు.. కరోనా లాంటి విపత్తులు సంభవిస్తే స్పెషాలిటీ- ఆస్పత్రుల అవసరం ఉంటుందని.. ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు.. వైద్యాన్ని, చదువును డబ్బులతో సభ్యులు కొలవటం సరికాదన్నారు.. ఏ ప్రైవేట్ సంస్థ అయినా స్వతంత్ర సంస్థ కాదని.. వాళ్ళు ప్రజలకు సేవ చేయటం కోసం పనిచేయరని స్పష్టం చేశారు. చంద్రబాబు ఎప్పుడూ ముఖ్యమంత్రి అయినా ఎంతసేపు ప్రైవేట్ ప్రైవేట్ అంటారని.. ఆయన మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇలాగే చేస్తున్నారన్నారు.. విద్యా, వైద్యం కమర్షియల్ కాదు.. గత ప్రభుత్వ హయాంలో జగన్ తీసుకువచ్చారని మేం మద్దతుగా మాట్లాడటం లేదన్నారు.. మంచి ఎవరు చేసిన మంచి అనాలి.. అందుకే ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు గుర్తుంచుకుంటున్నామని చెప్పారు.. పీపీపీ అంటే వాళ్లకు అద్దెకు ఇవ్వటమే అని మీరే చెప్పారు.. అద్దె ఇంట్లో ఉన్నవాడు ఇల్లు ఎలా చూసుకుంటాడు.. వాళ్లకు బాధ్యత ఉంటుందా..? పోర్టులు కూడా ప్రైవేటీకరణకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ముడిపెడితే ఎలా..? సంక్షేమం ప్రభుత్వ బాధ్యతా? ప్రభుత్వం బేషజాలకు పోకుండా పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. మీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్నాం.. మేం ఎప్పుడు మొదలు పెట్టాం.. కోవిడ్ సమయంలో ఎవరైనా బయటకు

వచ్చారా..? మీ నాయకుడు కోవిడ్ సమయంలో హైదరాబాద్ నుంచి బయటకు వచ్చారా..? పూర్తిస్థాయిలో పనులు జరగాలనే కొంత సమయం పడుతుంది కదా? మీరు చేయాల్సిన పనులు ఆపి మాపై నిందలు వేస్తున్నారు.. ఇప్పుడు పెట్టే ఖర్చు ఎవరి జేబులోంచి ఇవ్వటం లేదు. నాబార్డు నిధులు వాడుకోవచ్చు.. మాట్లాడితే పులివెందుల కళాశాలకు ఖర్చు పెట్టారు అంటారు.. అది రాష్ట్రంలో లేరా.. మేం అధికారంలో ఉన్నప్పుడు కుప్పం మున్సిపాలిటీ- మేమే చేశాం.. ప్రజారోగ్యాన్ని ప్రైవేటు- తాకట్టు- పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

# గ్రూప్-1 విజేతలకు ఊరట



హైదరాబాద్: గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు- చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు- జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే

నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# అమరావతిపై వైకాపా కుట్రలు



అమరావతి:అమరావతిలో వైకాపా కుట్రల వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదని, అందుకే మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చిందన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శాసనభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడు ముక్కలాట ఆడిందని.. దీంతో అమరావతిలో అడవిలా పెరిగిన చెట్లను తొలగించేందుకు రూ.30 కోట్లు- ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జీల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. మార్చి 31 నాటికి 3,500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 2019కి ముందు పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

ప్రశ్నించారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్ల విషయంలో తేడా ఎందుకు చూపుతోందని అడిగారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.హడ్కో, ప్రపంచ బ్యాంకు ద్వారా రాజధాని నిర్మాణానికి రుణాలు తీసుకున్నాం. పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయ్యాక ప్రధానిని పిలిచి ప్రారంభోత్సవం చేస్తాం. ఆమదాలవలసలో అమృత్-2లో భాగంగా అక్రమాలు జరిగింది నిజమే. కట్ట నిర్మాణ పనులతో పాటు- మరికొన్నింటి విషయంలో నిధుల దుర్వినియోగం జరిగింది. కమిటీ- నివేదిక వచ్చింది.. దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని నారాయణ తెలిపారు. ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాలు నిర్మాణం జరుగుతుందన్నారు. గత రెండు నెలలుగా వర్షాల వల్ల అమరావతి నిర్మాణ పనులకు ఆటంకం కలిగిందని తెలిపారు. ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు అమరావతి పనుల్లో పాల్గొంటున్నారని.. మార్చి 31 నాటికి 3500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో టెండర్ నిబంధనలు పెట్టామని మంత్రి నారాయణ వెల్లడించారు.విశాఖ మౌలిక సదుపాయాలకు సంబంధించి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయ సమాధానం ఇచ్చారు. జీవీఎంసీని నియోజకవర్గాల ప్రాతిపదికన 10 జోన్‌లుగా విభజించామని... త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. జోనల్ కమిషనర్‌లకు అధికారాలపై పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విశాఖలో రూ.665 కోట్లతో సీవరేజి ప్రాజెక్ట్‌కు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. జీవీఎంసీ పరిధిలో తాగునీటి కోసం కొత్తగా ప్రాజెక్ట్ అమలు చేయనన్నామని తెలిపారు. విశాఖపట్నంలో డ్రెయిన్లు 4863 కి.మీ మేర అవసరం ఉండగా 3583 కిమీ మేర ఉన్నాయని.. మరో 193 కిమీ మేర డ్రెయిన్ల పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. విశాఖలో రోడ్లు వెడల్పు చేసిన చోట వివిధ కారణాలతో టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సింహాచలం టీడీఆర్ బాండ్లపై దేవదాయ శాఖ అధికారులతో చర్చిస్తున్నామన్నారు.

తణుకు టీడీఆర్ బాండ్ల వివాదం తర్వాత ఇతర కార్పొరేషన్‌లలో బాండ్ల జారీ ఆలస్యం అయిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్



హైదరాబాద్: గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్



యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు- , బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు- మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ-ఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా-టైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్‌లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖుదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటు-ంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటు-ంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేశారు.

## బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు.

## హిందూపూరంలో చేనేతలకు భరోసా

అమరావతి: హిందూపూరంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటు-పై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ (ఎస్సీడీపీ) ఏర్పాటు-పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు-, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు- చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు-, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టు-కుని చేనేత దుస్తుల రూపకల్పనపై

నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు- వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు. సిల్క్ శారీలో పట్టు- ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు. సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు- రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు- సాగు పెంచేలా చర్యలు తీసుకుంటు-న్నట్లు- వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు- సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పట్టు- ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు- మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని బాలకృష్ణ తెలిపారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్‌ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై శిక్షణ ఇస్తున్నట్టు వివరించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఇది ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. హిందూపురంలో చేనేత కార్మికులకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వ స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ మంజూరు అయ్యిందని తెలిపారు. ఈ క్లస్టర్ ద్వారా 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు.

## మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం



ఖమ్మం: ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపునకు గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌలిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు- లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు- బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు-న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు- అధికారులు అంచనా వేశారు.

# ఫల, పుష్ప ప్రదర్శన, మీడియా సెంటర్ ప్రారంభించిన టీటీడీ చైర్మన్






**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 24.**

టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్. నాయుడు బుధవారం తిరుమలలో కల్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఫల, పుష్ప, ఫోటో ప్రదర్శనతో పాటు రామ్ భగీచా–2 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్‌లో చైర్మన్ మాట్లాడుతూ బుధవారం సాయంత్రం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యే వార్షిక బ్రహ్మోత్సవాల వైభవాన్ని ఫల, పుష్ప, ఫోటో ప్రదర్శన ప్రతిబింబిస్తోందని తెలిపారు. తిరుమలలో రవాణా, క్యూ లైన్ విధానం, అన్నప్రసాదం, లడ్డు ప్రసాదం పంపిణీ తదితర విశేషాలను తెలియజేసే అరుదైన ఫోటోలు ఆకర్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఆయుర్వేద, అటవీ శాఖ, శిల్పకళాశాల స్టాల్స్‌ను ఆయన అభినందించగా, టీటీడీ పబ్లికేషన్స్, అగరబత్తి స్టాల్‌ను కూడా సందర్శించారు. గార్డెన్ విభాగం రూపొందించిన ఘటోత్కచ, బకాసుర, సురస, ద్రౌపది స్వయంవరం వంటి పురాణ నేపథ్య పుష్ప అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని చైర్మన్ కొనియాడారు. అదేవిధంగా, బెంగళూరుకు చెందిన కళాకారిణి శ్రీమతి గౌరి రూపొందించిన సైకత శిల్పంలో ఆనందనిలయ విమాన వెంకటేశ్వరుని మోసుకెళ్తున్న మహాగరుడ రూపకల్పన విశేషంగా ఆకట్టుకుంటోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుమలలో మీడియా అందిస్తున్న సేవలను అభినందించిన చైర్మన్ శ్రీ వేంకటేశ్వర స్వామి వైభవాన్ని స్ఫూర్తిదాయకంగా ప్రచారం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రతికూల అంశాలు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకురావాలని, వాటికి పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తామని, వాటిని సంచలనాత్మకంగా చూపించడం మానుకోవాలని మీడియాకు సూచించారు. స్వామి అనుగ్రహంతో భక్తులందరూ వార్షిక బ్రహ్మోత్సవాలను ఆనందంగా తిలకించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మి, శ్రీమతి జనకీదేవి, శ్రీ శాంతారామ్, శ్రీ నరేష్ కుమార్, శ్రీ జంగా కృష్ణమూర్తి, చీఫ్ పీఆర్వో డా.టి.రవి, గార్డెన్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు, ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్, ఎస్వీ శిల్ప కళాశాలకు చెందిన శ్రీ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత మాదకద్రవ్యాలను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

**పెండేకల్ ఆర్.ఎస్ నందు డాగ్ స్క్వాడ్,బాంబ్ స్క్వాడ్ తో తనిఖీలు చేసిన పోలీసులు.**

**తుగ్గలి ఇన్చార్జి ఎస్ఐ ఎన్.సి మల్లికార్జున.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**





తుగ్గలి మండల పరిధిలోని గల పెండేకల్ ఆర్.ఎస్ రైల్వే స్టేషన్ నందు తుగ్గలి, జొన్నగిరి పోలీసులు నాకా బంది ను నిర్వహించారు. గంజాయి,మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పత్తికొండ డి.ఎస్.పి వెంకటరామయ్య,రూరల్ సీఐ పులి శేఖర్ ల సూచనల మేరకు బుధవారం రోజున తుగ్గలి ఇన్చార్జి ఎస్ఐ ఎన్.సి మల్లికార్జున ఆధ్వర్యంలో పెండేకల్లు ఆర్.ఎస్ ప్లాట్ఫామ్,అనుమానితుల బ్యాగులను,పార్సిల్ కార్యాలయాన్ని వారు తనిఖీ చేశారు. గుత్తి నుండి కర్నూలు కు వెళ్తున్న డెమో రైలును పోలీసు అధికారులు తనిఖీ చేశారు. పార్సిల్ కార్యాలయంలో ఏదైనా పార్సిల్ అనుమానాస్పదంగా ఉన్నా,ఎక్కువ రోజులు పార్సిల్ డెలివరీ కాకుండా ఉంటే అటువంటి సమాచారాన్ని పోలీసులకు సమాచారం అందించాలని వారు తెలియజేశారు. ఎవరైనా నిషేధిత గంజాయి మాదకద్రవ్యాలను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఎవరికైనా డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టీం టోల్ ఫ్రీ నెంబర్ 1972 సమాచారం అందించాలని,సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలియజేశారు. ఇప్పటికే పోలీసు వారు మాదక ద్రవ్యాలపై ఈగల్ టీం,పోలీసులు డ్రగ్స్ వద్దు బ్రో అనే అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పోలీసులు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్,బాంబు స్క్వాడ్ పోలీసులు,తుగ్గలి మరియు జొన్నగిరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు జీఓ 98 నిరుద్యోగుల సమస్యకు మార్గం సుముగం.





**నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య చొరవతో సమస్యకు పరిష్కారం.**

**రాష్ట్ర ఇ ఎన్ సి శ్యాంప్రసాద్ తోటి అధికారుల సహకారం మరువరానిది.**

**ప్రభుత్వానికి నివేదిక పంపిన ఇ ఎ న్ సి అధికారులు**

**జీఓ 98 నిరుద్యోగుల సంఘం నాయకులు నారాయణరెడ్డి వెల్లడి.**

**ఉత్తేజిత ప్రతినిధి..నందికొట్కూరు, సెప్టెంబరు: 24**

: శ్రీశైలం నీటిమొంపు నిరుద్యోగుల సమస్యకు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య చొరవ తో జీఓ 98 రెండవ జాబితా 674 మందికి రాష్ట్ర ఇరిగేషన్ ఇన్ చీఫ్ ఇంజనీర్ శ్యాం ప్రసాద్ ప్రభుత్వానికి కట్ ఆఫ్ డేట్ పెంచి ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేసిన వారి స్థానంలో ఖాళీగా ఉన్న 205 పోస్టులను రెండవ జాబితా లోని వారికి ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఎందుకు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య చోర్వతోనే సాధ్యమైందని శ్రీశైలం నీటి ముంపు నిరుద్యోగుల సంఘం నాయకులు అధ్యక్షులు ఎస్ నారాయణరెడ్డి,శ్రీనివాసులు, నారాయణ,శ్రీరాములు బుధవారం తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వానికి జీవో 98 కింద శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో సర్వస్వం కోల్పోయిన ముంపు బాధిత కుటుంబాలలో ఒకరికి ఉద్యోగాలు కల్పించాలని ప్రజాప్రతినిధులకు అధికారులకు ఎన్నో ఆందోళన ద్వారా వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2004వ సంవత్సరంలో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకానికి జల హారతికి వచ్చిన సందర్భంగా నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్చార్జ శివానందరెడ్డి సీఎం దృష్టికి జీవో 98 నిరుద్యోగుల సమస్యను తీసుకెళ్లడంతో స్పందించిన సీఎం కటాఫ్ డేట్ పెంచుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి నా వెంటనే కర్నూలు జిల్లా కలెక్టర్ ఆనాడు గ్రామాలలో నిరుద్యోగుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రత్యేక అధికారులను నియమించి అర్హులైన 674 మంది ఉన్నట్లు తేల్చడం జరిగిందన్నారు. అయితే అనంతరం జరిగిన ఎన్నికలలో ప్రభుత్వాలు మారడంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం లో ప్రజా ప్రతినిధులకు, జిల్లా ఉన్నత అధికారులకు, రాష్ట్ర మంత్రులకు మొరపెట్టుకోవడం జరిగిందన్నారు. అయినప్పటికీ నిరుద్యోగుల పట్ల కరుణించకపోగా అప్పటి ఎమ్మెల్యే ద్వారా పంపించిన ఫైల్ వెనక్కి పంపడం జరిగిందని వారు తెలిపారు. ఆ ప్రభుత్వంలో ఉద్యోగాలు రాకపోగా నీటి ముంపు నిరుద్యోగ బాధితులపై కేసులు పెట్టారని వారు అన్నారు. రాష్ట్రంలో 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అప్పటి ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు యువనే నేత నారా లోకేష్ నియోజకవర్గంలో పర్యటించిన యువ గలం పాదయాత్రలో జీఓ 98 బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి కి జల హారతి ఇచ్చేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలం నీటి ముంపు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయం ను స్థానిక ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, మాండ్ర శివానందరెడ్డి లు ఆయన దృష్టికి తీసుకుపోగా స్పందించిన ముఖ్యమంత్రి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ స్పందించి ఉమ్మడి జిల్లాల ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కు ఇరిగేషన్ శాఖలో ఎన్ని లస్కర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయో వివరాలు తెలుపుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించడంతో వెంటనే స్పందించిన సీఈ కరీం మొదటి విడతలో లస్కర్లుగా తీసుకున్న వారి స్థానాల్లో 10 పదవీ విరమణ చేసిన 205 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలుపుతూ రాష్ట్ర ఇరిగేషన్ అధికారులకు నివేదికలను పంపడం జరిగిందన్నారు. వారి స్థానంలో భర్తీ చేసినట్లు అయితే రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి భారం ఉండదని పాత ఫైనాన్స్ అప్రూవల్ తోనే కొత్త వారికి ఉపాధి కల్పించవచ్చని తెలుపుతూ ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ జిల్లా నీటిపారుదల శాఖ సీఈ పంపిన నివేదికల ఆధారంగా రాష్ట్ర ఇరిగేషన్ ఇన్ చీఫ్ ఇంజనీర్ శ్యాం ప్రసాద్ కు నివేదికలు చేరడంతో స్థానిక నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య, పగి డ్యాముల టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డిలు బుధవారం రాష్ట్ర సచివాలయంలోని నీటిపారుదల శాఖ ఈ ఎన్ సి కలిసి

నిరుద్యోగుల బాధలను వివరించడంతో స్పందించిన ఈఎ న్ సి కార్యాలయ అధికారులతో 98 జీఓ పై చర్చించి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందన్నారు. త్వరలోనే శ్రీశైలం ముంపు బాధితులకు రెండవ జాబితాలోని వారిక ఆశలు నెరవేరుతాయి అన్నారు. ఇందుకు

సహకరించినటువంటి నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్యకు,నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి కి,నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా,ఉమ్మడి జిల్లా నీటిపారుదల శాఖ సి ఈ కబీర్ కు టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి కి శ్రీశైలం నీటి ముంపు నిరుద్యోగులు ధన్యవాదాలు తెలిపారు.

# అంతర పంటలతో రైతులకు అధికమేలు: ఎ.ఓ మల్లేష్ కుమార్

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 24**



రైతులు ఒకే పంట కాకుండా అంతరపంటలు వేసుకోవాలని, తద్వారా అధికమేలు, అధిక ఆదాయం పొందవచ్చని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలం బ్రాహ్మణ దొడ్డి గ్రామంలోని రైతుసేవ కేంద్రం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు పత్తి పంట వేసేటప్పుడు అంతర పంట మరియు రక్షక పంటలను వేసుకోవాలని,తద్వారా మిత్ర పురుగుల సంఖ్య పెరిగి, శత్రువులను సహజంగా నియంత్రించుకోవచ్చని అలాగే రైతులకు పంటపై పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవచ్చని అన్నారు. ఎర పంటలైన ఆముదం లేదా బెండ రెండు లేదా మూడు వరుసలు వేసుకోవడం వల్ల కాయ తొలుచు పురుగు ఉధృతిని నియంత్రించవచ్చని తెలిపారు. అనంతరం నానో యూరియా, నానో డీఏపీ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో సాగుచేసినటువంటి ప్రతి రైతు కచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం క్షేత్రస్థాయిలో పత్తి మరియు కంది పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈఓ శిరీష, ఎంపీఈఓలు భాస్కర్, వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.

**ఆటో తుపాన్ వాహనం డీ. 20 మంది వ్యవసాయ కూలీలకు గాయాలు.**



**ఉత్తేజిత ప్రతినిధి...నందికొట్కూరు : సెప్టెంబర్ 24**





జూపాడు బంగ్లా మండలం తంగడంచ సమీపంలో జైన్ పరిశ్రమ వద్ద జాతీయ రహదారి 340సి పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం మండలం లోని తాటిపాడు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ప్రయాణిస్తున్న ఆటోను పిఎస్కె కంపిణి కి చెందిన తుపాన్ వాహనం డికొట్టిన సంఘటలో 20మంది కూలీలు తీవ్ర గాయపడ్డారు. వ్యవసాయ కూలీలు పారుమంచాల పొలిమేరలో పచ్చి మిరపకాయ కోతలకు వెళ్లరు. పనులు ముగించుకొని సాయంత్రం తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన వారిలో గ్రామానికి చెందిన కుమ్మరి మంగమ్మ, జయమ్మ, నీలమ్మ, లీలావతమ్మ, సుబ్బమ్మ, కర్ణమ్మ, జంగమ్మ, రమణమ్మ, మహేశ్వరమ్మ, హారిక, ఊసేన్ భీ, ఆటో డ్రైవర్ రాఘవేంద్ర మరి కొందరు మహిళలు లు ఉన్నారు. విషయం తెలుకున్న జూపాడు బంగ్లా ఎస్సై మల్లికార్జున ఘటన స్థలానికి వెళ్లి క్షత్రాగాత్రులను చికిత్స కొరకు నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నందికొట్కూరు తహసీల్దార్ శ్రీనివాసులు, జూపాడు బంగ్లా తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ లు నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షత్రాగాత్రులను పరమార్శించారు.

# నందికొట్కూరులో బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభం.

**- స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుతాం**

**- బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రారంభం**

**- బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు.**



**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి సెప్టెంబర్ 24:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఢిల్లీలో కాదు గల్లీలో కూడా బిజెపి సత్తా చాటుదామని, బిజెపి పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్తల కృషి చేయాలని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలో బిజెపి నూతన కార్యాలయం ప్రారంబోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు జరుగుతున్న పక్షోత్సవాల లో భాగంగా నందికొట్కూరు లో బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలలో విజయం సాధించి నందికొట్కూరులో బిజెపి జెండా ఎగరవేసి కంచుకోటగా నిలుస్తామన్నారు. కూటమిలో భాగంగా బిజెపికి కేటాయించిన ప్రతి సీటులో విజయం సాధించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. యువ నాయకత్వానికి మద్దతుగా నిలవాన్నారు. సమిష్టిగా కష్టపడి పార్టీని బలోపేతం చేయాలన్నారు. రానున్న రోజులలో నందికొట్కూరు బిజెపి కంచుకోట గా మారుతుందన్నారు. బిజెపి లో గ్రూపు రాజకీయాలు లేవన్నారు. బిజెపి గెలుపు ఆలస్యం కావచ్చు కానీ వచ్చిందంటే అది శాశ్వతం గా ఉంటుందన్నారు. ప్రపంచం దేశాలు ప్రధాని మోడీ లాంటి నాయకుని కోసం చూస్తున్నాయన్నారు. పార్టీలు, కుల మత ప్రాంతం బేధం లేకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న ఘనత మోడీ దన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మోడీకి దత్తత రాష్ట్రం అన్నారు. అంపాశయం మీదున్న ఏపీని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హేమసుందర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆగస్త్య శివకృష్ణ యాదవ్ , బిజెపి జాతీయ మహిళా మోర్చా సభ్యురాలు షేక్ మొమీన్ షబానా, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మానపాటి శ్రీనివాస గౌడ, బిజెపి నాయకులు చల్లా దామోదర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, అశ్విన్ కుమార్, వేణు, శివశంకర్, రాజేశ్వర రెడ్డి, మధు, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రోత్సవాలు...

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్సెప్టెంబర్ 24**



దేవీ శరన్నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య సాగుతున్నాయి. బుధవారం మండల కేంద్రం సి. బెళగల్లో కొలువైన అమ్మవారు అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. పూజారి సుదర్శణమాచా ర్యులు స్థానిక ఈశ్వర ఆలయ ఆవరణలో కొలువైన అమ్మవారికి అష్టోతరజపం, సహస్రనామార్చన, పారాయణం, పంచామృత అభిషేకం, కుంకుమార్చులనలు నిర్వహించారు. కోమటి వీధిలో వెలసిన శ్రీ కన్యక పరమేశ్వరి దేవి, బస్టాండ్లో పార్వతి అమ్మవార్లు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పోలకల్ కొత్త బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజల నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# అత్యంత విశ్వసనీయ సంస్థలలో ఆర్డీటీ( రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) సంస్థ ఒకటి.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 24 బుధవారం పట్టణంలోని మల్లెల గ్రూప్స్, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, న్యూ లైఫ్ స్వచ్ఛంద సేవ సంస్థ, మరియు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గారి అధ్యక్షతన సేవ్ ఆర్డిటి అనే కార్యక్రమాన్ని నిర్వహించి ఎమ్మార్వో ఆఫీస్ నందు ఎమ్మార్వో గారికి ఆర్డిటిని కాపాడండి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లెల గ్రూప్ అధినేత డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు , జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల , జిల్లా కార్యదర్శి గర్జి హనుమన్న పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు సింగినేటి నరసన్న వికలాంగుల హక్కుల రాష్ట్ర నాయకులు బీసీ నాగరాజు గార్లు మాట్లాడుతూ, కుల మతాలకు, ప్రాంతాలకు, పార్టీలకతీతంగా సామాజిక సేవ చేసే సంస్థలలో అత్యంత విశ్వసనీయమైన సంస్థ ఆర్డిటి సంస్థ. ఈ సంస్థను 1969 వ సంవత్సరంలో విన్సెంట్ ఫెర్రర్ స్థాపించడం జరిగింది. ఈ సమస్త యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామీణ అభివృద్ధి, పేదరిక నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం పనిచేయడం. ఆర్డిటి అనేది పేద దళిత వికలాంగ మహిళ రైతు వర్గాల ప్రజల యొక్క జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆర్డిటి అనేది గత 56 సంవత్సరాల నుండి కుల మతాలకతీతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో సుమారుగా 3800-4000 గ్రామాలలో సేవలందిస్తుంది. అంతేకాదు సుమారుగా ఐదు లక్షల కుటుంబాలు అనేక రకాలుగా విద్య పరంగా, వైద్య పరంగా, వ్యవసాయపరంగా, వ్యాపార పరంగా గృహ నిర్మాణ పరంగా వృత్తిపరంగా స్టోర్స్ పరంగా ఇలా అనేక రకాలుగా లబ్ధి పొందాయి ఐదు లక్షల కుటుంబాలు.




ఇలాంటి అత్యంత విశ్వసనీయ సంస్థకు ప్రస్తుతం ఎఫ్ సి ఆర్ ఏ చట్టం ద్వారా కొన్ని సమస్యలు సవాలు ఎదురయ్యాయి. ఈ ఎఫ్ సి ఆర్ ఏ(%FCRA%) చట్టం భారతదేశంలోని విదేశీ ఫండ్స్ పొందే వ్యక్తులు, సంస్థలు, ఎన్జీవోస్ మొదలైన వాటిని నియంత్రణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం అమలుపరిచే చట్టమే ఎఫ్ సి ఆర్ ఏ(%FCRA). అయితే ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్నటువంటి, ఎఫ్ సి ఆర్ ఏ నిబంధనల ప్రకారం ఆర్డిటి సంస్థకు ఏకకాలంలో అనుమతులు లభించే విధంగా చర్యలు తీసుకుని సహకరించి, రాష్ట్రంలో ఆర్డిటి సంస్థ ఇంకా మెరుగైన సేవలు అందించడానికి మార్గం సులభతరం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని, బిజెపి రాష్ట్ర నాయకులను, కోరడమైనది.

అంతేకాక ఈ ఆర్డిటి సంస్థకు ఎదురైన సమస్య లు పట్ల రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ కేంద్రంతో మాట్లాడ్డం కూడా జరిగింది. అయినప్పటికిని కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయలేదు. కావున ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆర్డిటి సంస్థ ను కాపాడాలని, ఎఫ్ సి ఆర్ ఏ చట్టం నుండి ఆర్డిటి సంస్థకు ఏకకాలంలో అనుమతులు లభించే లాగా కృషి చేయాలని మాట్లాడడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆర్డిటి సంస్థ ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు మొదలగు వారు పాల్గొన్నారు.




# మట్కా బీటర్ అరెస్ట్

## 1650 రూపాయలు స్వాధీనం.

## జొన్నగిరి ఎస్.ఐ మల్లికార్జున

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**

తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో బోడిబండ తాండ గ్రామ సరిహద్దులలో పక్కీరప్ప స్వామి గుడి వద్ద బుధవారం రోజున ఉదయం 10 గంటల సమయంలో మట్కా ను రాస్తున్న ప్యాపిలి గ్రామమునకు చెందిన సి. వెంకటేష్ ను అదుపులోకి తీసుకున్నట్లు జొన్నగిరి ఎస్ఐ ఎన్.సి మల్లికార్జున తెలియజేశారు. అదేవిధంగా అతని వద్ద నుండి 1650 రూపాయలు మరియు మట్కా చీటీ సీజ్ చేసి సదరు వ్యక్తి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలియజేశారు.ఎవరైనా జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో పేకాట గాని,మట్కా గాని నిర్వహిస్తే జొన్నగిరి పోలీస్ వారికి సమాచారం (ఎస్.ఐ 9121101133) తెలియజేయాలని ప్రజలకు ఎస్ఐ తెలియజేశారు.పోలీసులకు సమాచారం అందించిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచబడతాయని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జొన్నగిరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోన్లపై కొత్త వడ్డీ రేట్లు..

ఎస్బీఐ కీలక ప్రకటన చేసింది. లేటెస్ట్ ఎంసీఎల్ఆర్ రేట్లు ప్రకటించింది. ఈ ఎంసీఎల్ఆర్ను బట్టే లోన్లపై వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయని చెప్పొచ్చు. జనవరి 15 నుంచే ఈ కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి రానున్నాయి. ఏయే ఎంసీఎల్ఆర్ ఏ లోన్లకు ముడిపడి ఉంటాయనేది చూద్దాం.

ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంక్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను సవరించింది. ఇప్పుడు జనవరి 15 నుంచి కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి రానున్నట్లు వెల్లడించింది. ఇది 2025 ఫిబ్రవరి 15 వరకు కొనసాగుతాయని తాజాగా బ్యాంక్ తన అధికారిక వెబ్సైట్లో వెల్లడించింది. ఎంసీఎల్ఆర్ మారితే బ్యాంకులో ఇతర అన్ని రకాల లోన్లపై ప్రభావం పడుతుందని చెప్పొచ్చు. ఇందులో హెూం లోన్లు, పర్సనల్ లోన్లు, కార్ లోన్లు వంటివి ఉన్నాయి. అయితే ఫైనల్ రుణ రేట్లు అనేది రుణ గ్రహీత ఆదాయం, జీతం, సిబిల్ స్కోరు ఇతర అంశాల ఆధారంగా మారుతుంటాయని చెప్పొచ్చు. ఎంసీఎల్ఆర్ అనేది బ్యాంకులు దాదాపు ప్రతి నెలా ప్రకటిస్తూనే ఉంటాయి. ఇవి పెరగొచ్చు లేదా తగ్గొచ్చు లేదా స్థిరంగా ఉండొచ్చు.

ఎంసీఎల్ఆర్ అనేది రుణ ఆధారిత వడ్డీ




రేటు. బ్యాంకులు లోన్లపై వసూలు చేసే కనీస వడ్డీ రేటు అన్నమాట. దీని కంటే తక్కువ వడ్డీకి బ్యాంకులు లోన్లు ఇచ్చేందుకు వీలుండదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేట్లను బట్టి ఇది మారుతుంటుంది. రెపో రేటు పెరిగితే బ్యాంకులు ఎంసీఎల్ఆర్ పెంచుతుంటాయి. అక్కడ తగ్గిస్తే.. ఇక్కడ కూడా ఎంసీఎల్ఆర్ తగ్గుతుందని చెప్పొచ్చు. ఇక ఎంసీఎల్ఆర్ పెరిగితే లోన్ వడ్డీ రేట్లు పెరుగుతాయి. అప్పుడు ఎక్కువ ఈఎంఐ కట్టాల్సి వస్తుంది.

2025 జనవరికి సంబంధించి ఎస్బీఐ లేటెస్ట్ ఎంసీఎల్ఆర్ రేట్ల విషయానికి వస్తే.. ఓవర్నైట్ ఎంసీఎల్ఆర్ 8.20 శాతం వద్ద ఉంది. 3 నెలల ఎంసీఎల్ఆర్ 8.55 శాతంగా ఉంది. 6 నెలల టెన్యూర్కు ఎంసీఎల్ఆర్ 8.90 శాతంగా ఉంది. ఎక్కువగా ఆటో లోన్లకు లింక్ అయి ఉండే ఏడాది టెన్యూర్ ఎంసీఎల్ఆర్ 9 శాతంగా ఉండగా.. రెండేళ్లు, మూడేళ్ల ఎంసీఎల్ఆర్ 9.05 శాతం, 9.10 శాతంగా ఉన్నాయి. పర్సనల్ లోన్లు.. రెండేళ్ల టెన్యూర్కు ముడిపడి ఉంటాయి. అంటే 9.05 శాతం ఎంసీఎల్ఆర్ కాగా.. దీని కంటే కాస్త ఎక్కువ శాతంతో వడ్డీ రేట్లు ప్రారంభమవుతుంటాయి. ఇక ఎస్బీఐ బేస్ రేటు 10.40 శాతంగా ఉంది. బెంచ్మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు వార్షిక ప్రాతిపదికన చూస్తే 15.15 శాతంగా ఉంది. ఎస్బీఐ హెూం లోన్ ఎక్స్టర్నల్ బెంచ్మార్క్ లెండింగ్ రేటు 9.15 శాతంగా ఉంది. కొత్త లోన్లపై హెూం లోన్ వడ్డీ రేట్లు ప్రస్తుతం 8.50 శాతంగా ఉంది. ఇతర బ్యాంకుల విషయానికి వస్తే బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంకు, ఐడీబీఐ బ్యాంకు ఎంసీఎల్ఆర్ రేట్లను సవరించలేదు. హెచ్డీఎఫ్సీ బ్యాంకు మాత్రం ఎంపిక చేసిన టెన్యూర్లపై 5 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది.

# 5 ఏళ్లకే లక్షను రూ.32 లక్షలు చేసిన స్టాక్..

రియల్ ఎస్టేట్ సెక్టార్కి ప్రముఖ కంపెనీ ఆర్డీబీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ పవర్ లిమిటెడ్ స్టాక్ అదరగొట్టింది. గత 5 ఏళ్ల సంవత్సరాల్లో ఏకంగా 3056 శాతం లాభాన్ని అందించి మల్టీబ్యాగర్ స్టాక్ గా నిలిచింది. లక్ష రూపాయల పెట్టుబడిని దాదాపు రూ.32 లక్షలు చేసింది. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు అందుకున్నట్లు ప్రకటించిన క్రమంలో ఫోకస్ లోకి వచ్చింది. మరి ఆ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకుందాం.

స్మాల్ క్యాప్ కేటగిరి రియల్ ఎస్టేట్ సెక్టార్ కంపెనీ ఆర్డీబీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ పవర్ లిమిటెడ్ స్టాక్ అదరగొట్టింది. తమ ఇన్వెస్టర్లను దీర్ఘకాలంలో మిలియనీర్లను చేసింది. ఈ కంపెనీ షేరు గత ఐదేళ్లలో కళ్ళు చెదిరే లాభాలు అందించింది. గత 5 ఏళ్లలో 3056 శాతం లాభాన్ని అందించి మల్టీబ్యాగర్ షేర్లలో ఒకటిగా నిలిచింది. ఒకవేళ 5 ఏళ్ల క్రితం రూ. 1,00,000 పెట్టుబడి పెట్టి షేర్లు కొన్నట్లయితే ఇప్పుడు మీ షేర్ల విలువ దాదాపు రూ. 32 లక్షలు అవుతుంది. ఐదేళ్ల క్రితం రూ. 15.68 వద్ద ఉన్న కంపెనీ షేరు.. ఇప్పుడు రూ. 495 వద్దకు చేరింది.

జనవరి 10, 2025 నాటి దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ టెండర్లలో పాల్గొని రెండు లెటర్ అఫ్ అవార్డ్స్ పొందినట్లు కంపెనీ తెలిపింది. మొదటి ప్రాజెక్టులో భాగంగా జార?ండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని డీవీసీ కమాండ్ ప్రాంతంలో వివిధ రకాల బిల్డింగులపై 10 సామర్థ్యం గల గ్రిడ్ కనెక్టెడ్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇందు కోసం కావాల్సిన ఎక్విప్మెంట్స్, స్పేర్



పార్ట్స్ సరఫరా చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. రెండో ఒప్పందం (ప్రాజెక్టు)లో భాగంగా ఐదేళ్ల పాటు సోలార్ పీవీ ప్లాంట్ పూర్తి నిర్వహణ, ఆపరేషన్, మెయింటనెన్స్ చేయాలని తెలిపింది. ఈ ప్రకటన చేసిన క్రమంలో స్టాక్ ఫోకస్లోకి వచ్చింది. ఇన్వెస్టర్లు కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు.

కంపెనీ స్టాక్ అవుట్ లుక్ పరిశీలిస్తే ఇవాళ్టి స్టాక్ మార్కెట్ ట్రేడింగ్లో ఆర్డీబీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ పవర్ షేరు 2.04 శాతం లాభాపడి రూ. 494.85 వద్ద ట్రేడవుతోంది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 612.65, కనిష్ఠ ధర రూ. 78.30గా ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 1 శాతం, గత నెల రోజుల్లో 8 శాతం నష్టపోయింది. అయితే గత ఆరు నెలల్లో ఈ షేరు 240 శాతం మేర లాభాలు ఇచ్చింది. గత ఏడాదిలోనే ఈ షేరు 468 శాతం మేర పెరిగింది. గత ఐదేళ్లలో 3056 శాతం లాభాన్ని అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 855.27 కోట్లుగా ఉంది. ఈ స్టోరీ కేవలం సమాచారం కోసమే. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు రిస్క్తో ఉంటాయి. నష్టభయం ఎక్కువ. పూర్తి వివరాలు తెలుసుకుని, నిపుణుల సలహా మేరకే పెట్టుబడి పెట్టాలి. లేదంటే నష్టపోవచ్చు.

# కార్చిచ్చుకు కారణమేంటి..

అమెరికా చరిత్రలో అత్యంత ఘోర విపత్తుగా భావిస్తున్న లాస్ ఏంజెల్స్ కార్చిచ్చు ఇంకా కొనసాగుతూనే ఉన్నది. జనవరి 7న మొదలైన ఈ వైల్డ్ ఫైర్ వారం రోజులు గడుస్తున్నప్పటికీ పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. అగ్నిమాపక సిబ్బంది చిన్నచిన్న మంటలను అదుపులోకి తెస్తున్నా.. పెద్ద అగ్ని కీలలు అదుపులోకి రావడం లేదు.

లాస్ ఏంజెల్స్: అమెరికా చరిత్రలో అత్యంత ఘోర విపత్తుగా భావిస్తున్న లాస్ ఏంజెల్స్ కార్చిచ్చు ఇంకా కొనసాగుతూనే ఉన్నది. జనవరి 7న మొదలైన ఈ వైల్డ్ ఫైర్ వారం రోజులు గడుస్తున్నప్పటికీ పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. అగ్నిమాపక సిబ్బంది చిన్నచిన్న మంటలను అదుపులోకి తెస్తున్నా.. పెద్ద అగ్ని కీలలు అదుపులోకి రావడం లేదు. బలమైన గాలుల కారణంగా మంటలు మరింత తీవ్రతరం అవుతాయని అంచనావేస్తున్నారు.కాగా, కార్చిచ్చు కారణంగా ఇప్పటివరకు వేలాది ఇండ్లను ధ్వంసమవగా, 25 మంది మృతిచెందారు. దాదాపు 30 మంది తప్పిపోగా వేలాదిమంది



నిరాశ్రయులయ్యారు. సుమారు 30 వేల ఎకరాలకుపైగా ఈ మంటలు వ్యాపించినట్లు తెలుస్తున్నారు. అసలు ఈ కార్చిచ్చుకు కారణం ఏంటి? మంటలు ఎలా అంటుకున్నాయి? దీనివెనుక ఏదైనా కుట్ర దాగి ఉన్నదా? అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాణాలను హరిస్తున్న దావాగ్నిపై ఫెడరల్ విచారణ ప్రారంభమైంది. జోస్ మెడినా ఆధ్వర్యంలో 75 మందితో కూడిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఆల్కహాల్ టొబాకో అండ్ ఫైర్ఆర్మ్స్ బృందం దర్యాప్తు చేపట్టింది.

మంటలు ఎలా అంటుకున్నాయనే ప్రశ్నకు సమాధానం కోసం అంతా ఎదురుచూస్తున్నారు. ప్రతిఒక్కరికి సందేహాన్ని తాము తీర్చుతాం. కానీ లోతుగా విచారించిన తర్వాతే జవాబు లభించే అవకాశం ఉంటుందని విచారణ బృందానికి నేతృత్వం వహిస్తున్న జోస్ అన్నారు. ఈనెల 7న లాస్ ఏంజెల్స్కు పశ్చిమాన 32 కిలోమీటర్ల దూరంలోని పాలిసేస్లో మంటలు అంటుకున్నాయి. లాస్ ఏంజెల్స్ మాత్రమే కాదు, కాలిఫోర్నియాలోని చుట్టుపక్కల నగరాల నుంచి తెప్పించిన ఫైర్ ఇంజిన్లు, హెలికాప్టర్లతో నీటిని గుమ్మరిస్తున్నా మంటలు అదుపులోకి రావడం లేదు. ఇక్కడ 23 వేలకుపైగా ఎకరాల్లో మంటలు అంటుకున్నాయి.బలమైన గాలులు వీస్తుండటంతో లాస్ ఏంజెల్స్కు ఉత్తరం వైపున ఈటన్ ప్రాంతానికి మంటలు వ్యాపించాయి. ఇక్కడ కూడా 14 వేల ఎకరాలకు మంటలు అంటుకున్నాయి. శాన్ ఫెర్నాండోకు ఉత్తరాన హస్ట్ అనే చోట కూడా కార్చిచ్చు అంటుకున్నది. ఇక్కడ 800 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఆస్తులు కాలిబూడిదయ్యాయి.

న్యూ ఇయర్ వేడుకల ప్రభావమేనా?

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కాల్చిన బాణసంచా వల్ల కార్చిచ్చు సంభవించినట్లు అనుమానిస్తున్నారు. ఉపగ్రహ ఛాయా చిత్రాలు, రేడియో కమ్యూనికేషన్లు, స్థానికుల కథనాలు ఈ అనుమానాలకు ఊతమిస్తున్నాయి.

ఉత్తేజిత దినపత్రిక



# క్షీణించిన రూపాయి విలువ

భారత కరెన్సీ సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 0.4 పైసలు క్షీణించి రూ.86.39 వద్ద ముగిసింది. ంతర్జాతీయంగా డాలర్ బలపడటంతోపాటు అమెరికాలో ఉద్యోగ కల్పన పెరగడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది.

భారత కరెన్సీ సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 0.4 పైసలు క్షీణించి రూ.86.39 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటంతోపాటు అమెరికాలో ఉద్యోగ కల్పన పెరగడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది. అదేవిధంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల తగ్గింపు అంచనాలతో డాలర్ బలపడుతున్నది. గత నెలలో కొత్తగా 2.56 లక్షల మందికి ఉద్యోగాల కల్పన జరిగిందని యూఎస్ నాన్‌ఫార్మ్ పేరోల్స్ డాటా వెల్లడించింది. సర్వీస్ సెక్టార్, తయారీ రంగంలో 1.60 లక్షల ఉద్యోగాలను మాత్రమే కొత్తగా సృష్టించే అవకాశం ఉందని అంచనా వేసినప్పటికీ.. దానికి అదనంగా మరో ఉద్యోగాలు కల్పించడం కూడా డాలర్ బలపడటానికి కారణంగా మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి.

దీనికితోడు అమెరికా ట్రెజరీలకు ప్రాధాన్యం ఇస్తున్న విదేశీ ఇన్వెస్టర్లు భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకుంటున్నారు. ఇది మూలధన ప్రవాహానికి దారితీసింది. ఈ ఒక్క నెలలోనే విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి 4 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకున్నారు. దీంతో రూపాయిపై మరింత ఒత్తిడి పెరుగుతున్నది. అదేవిధంగా ట్రంప్ మరో వారం రోజుల్లో అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోనున్నారు. అధికారంలోకి వచ్చీరాగానే వాణిజ్యానికి సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటారనే అంచనాలు కూడా తోడవడంతో డాలర్ విలువ పెరుగుతూ వస్తున్నది. కాగా, గత మూడు నెలలుగా రూపాయి పతనం కొనసాగుతున్నది. రూపాయి క్షీణత మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, మార్చి నాటికి రూ.88కి పడిపోతుందని ఫారెన్ ఎక్స్ఛేంజ్ గ్లోబల్ హెడ్ బ్రాడ్ బెచెల్ అన్నారు.




# కుప్పకూలిన స్టాక్ మార్కెట్‌లు..

సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనం దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ ట్రేడింగ్ ప్రారంభంలోనే కుప్పకూలాయి. వరుసగా నాలుగోరోజు మార్కెట్‌లు నష్టపోయాయి. అన్ని సెక్టార్లలో అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ నిఫ్టీ 50 భారీగా పతనమయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ ట్రేడింగ్ ప్రారంభంలోనే కుప్పకూలాయి. వరుసగా నాలుగోరోజు మార్కెట్‌లు నష్టపోయాయి. అన్ని సెక్టార్లలో అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ నిఫ్టీ 50 భారీగా పతనమయ్యాయి. బీఎస్ఈ సూచీ సెన్సెక్స్ 800 పాయింట్లకుపైగా క్షీణించి 76,500కు పడిపోయింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా 23,172 పాయింట్లకు దిగి వచ్చింది.

మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సెగ్మెంట్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవడంతో సూచీలపై ప్రతికూల ప్రభావం పడింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ 5 నిమిషాల్లోనే రూ.5 లక్షల కోట్లు ఆవిరై రూ.430 లక్షల కోట్ల నుంచి రూ.425 లక్షల కోట్లకు పడిపోయింది. గత నాలుగు సెషన్లలో చూస్తే ఇన్వెస్టర్ల సంపద ఏకంగా రూ.17 లక్షల కోట్లు ఆవిరైంది. ఇవాళ స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలకు కొన్ని ముఖ్యమైన కారణాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.

చమురు ధరలు..

అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు గత మూడు నెలల్లోనే గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. అమెరికా ఆంక్షలు రష్యా చమురు సరఫరాపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్, చైనా దేశాలకు రష్యా అధిక చమురును సరఫరా చేస్తోంది. రష్యా లక్ష్యంగా జో బైడెన్ చమురు, గ్యాస్ సరఫరాపై ఆంక్షలు విధించారు.

రూపాయి పతనం

అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్ టైమ్ కనిష్టస్థాయికి అంటే రూ.86.27 కు పడిపోయింది. ముడి చమురు ధరలు పెరగడం, డాలర్ బలపడటం మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది.

ట్రంప్ విధానాలపై అనిశ్చితి

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న బాధ్యతలు చేపట్టనున్నారు. భారత్, చైనా సహా ఇతర దేశాలు లక్ష్యంగా ఆయన టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని ఆందోళనలు ఉన్నాయి. అయితే ఇది కచ్చితంగా జరుగుతుందని చెప్పే పరిస్థితి లేదు. ఒకవేళ టారిఫ్‌లు పెంచితే మాత్రం ఆసియా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం తప్పదు.

ఫారెన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు 2025లో జనవరి 10వ తేదీవరకే రూ.21,350 కోట్ల విలువచేసే షేర్లను విక్రయించారు. డిసెంబర్‌లో రూ.16,982 కోట్లతో పోల్చితే అధికంగా విక్రయాలు జరిపారు. అక్టోబర్ నుంచి వారు వరుసగా విక్రయాలు జరుపుతూనే ఉన్నారు.




# ఆరోగ్య బీమా క్లెయిములు కొత్త మార్గదర్శకాలు తెలుసా..!

ప్రస్తుతం ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య బీమా ఎంత అవసరం? అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మారిన జీవన ప్రమాణాలు, పెరుగుతున్న కాలుష్యం, పుట్టుకొస్తున్న వైరస్‌లు.. అన్నీ కలిసి అనారోగ్య సమస్యల వలయంలోకి అందర్నీ నెట్టేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నిజంగా హెల్త్ ఇన్సూరెన్స్ కొండంత ధైర్యమే. అందుకే అంతా ఆరోగ్య బీమాకు ఇంతలా ప్రాధాన్యాన్నిస్తున్నారు.

రెండేండ్లుగా ఏటా ప్రీమియంలనూ చెల్లిస్తున్నాడు. ఇంతలో తన కుమారుడికి అనారోగ్య సమస్య వచ్చింది. వెంటనే హెల్త్ ఇన్సూరెన్స్ ఉంది కదా.. అన్న ధైర్యంతో సమీపంలోని ఓ పెద్ద కార్పొరేట్ దవాఖానలో చేర్చాడు. కానీ చికిత్స జరుగుతుండగా.. బీమా క్లెయిమ్ తిరస్కరణకు గురైంది. సరైన పత్రాలు లేవంటూ బీమా సంస్థ చెప్పింది. అన్ని పత్రాలను సమర్పించినా ఈ రకమైన సమాధానం రావడం ప్రదీప్‌ను ఎంతగానో నిరాశపర్చింది. ఏం చేయాలో తెలియక అయోమయంలోపడ్డ ప్రదీప్‌ను ఆసుపత్రి బిల్లులు ఇంకింత ఆందోళనలోకి నెట్టాయి. ఈ పరిస్థితి మనలో చాలామందికి ఎదురయ్యే ఉంటుంది. అందుకే ఇలాంటి కేసుల్లో ఐఆర్‌డీఏఐ కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చింది. మరి అవేంటో తెలుసా..

ప్రస్తుతం ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య బీమా ఎంత అవసరం? అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మారిన జీవన ప్రమాణాలు, పెరుగుతున్న కాలుష్యం, పుట్టుకొస్తున్న వైరస్‌లు.. అన్నీ కలిసి అనారోగ్య సమస్యల వలయంలోకి అందర్నీ నెట్టేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నిజంగా హెల్త్ ఇన్సూరెన్స్ కొండంత ధైర్యమే. అందుకే అంతా ఆరోగ్య బీమాకు ఇంతలా ప్రాధాన్యాన్నిస్తున్నారు. అయితే పెరుగుతున్న క్లెయిముల్లో ఎక్కువగా తిరస్కరణకు గురవుతుండటం కనిపిస్తున్నది. వీటన్నింటినీ పరిశీలించిన బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ.. కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. అవి ఏం చెప్తున్నాయో తెలుసుకుందాం.

ఇదీ సంగతి..

గత ఏడాది పాలసీదారుల ప్రయోజనాల రక్షణార్థం ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) తెచ్చిన మార్గదర్శకాలు.. డాక్యుమెంటేషన్ అవసరాలను చాలా సులభతరం చేసింది. దీంతో పాలసీదారులపై అనవసరపు పత్రాలను సమీకరించే భారం తగ్గిందని చెప్పవచ్చు. అయినప్పటికీ కావాల్సిన డాక్యుమెంట్లు లేవని బీమా సంస్థలు మీ ఆరోగ్య బీమా క్లెయిమ్‌ను తిరస్కరిస్తే.. ఏం చేయాలో ఐఆర్‌డీఏఐ తమ మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొన్నది. క్లెయిమ్‌లో మీకున్న న్యాయపరమైన హక్కులనూ తెలియజేసింది. వాటిలో.. కావాల్సిన డాక్యుమెంట్లు లేవని, లేదా క్లెయిమ్ ఆలస్యమైందన్న కారణంతో బీమా సంస్థ పాలసీదారుల అభ్యర్థనను తిరస్కరించరాదు. ఒకవేళ క్లెయిమ్‌ను తిరస్కరిస్తే బీమా కంపెనీలు అందుకుగాను లిఖితపూర్వక వివరణను పాలసీదారులకు ఇవ్వాలి. క్లెయిమ్ నిరాకరణకు బీమా సంస్థ చూపిన కారణాలు పాలసీ నిబంధనలకు లోబడే ఉన్నాయా? అని పాలసీదారులు తెలుసుకోవచ్చు. తద్వారా తప్పిదాలను సరిదిద్దుకోవచ్చు. నేరుగా క్లెయిమ్‌కు కావాల్సిన ప్రధాన డాక్యుమెంట్లను మాత్రమే బీమా సంస్థలు పాలసీదారుల నుంచి కోరవచ్చు. పాలసీని జారీ చేసేటప్పుడు ప్రామాణిక సూచనల్ని తప్పక చేయాలి.

# త్రైమాసిక ఫలితాలపై ఆధారం




దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కొత్త ఏడాదిలో మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేస్తున్నారు. ఇటీవలి ఒడిదొడుకులు దీనికి రుజువు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,844.20 పాయింట్లు లేదా 2.32 శాతం క్షీణించి 77,378.91 వద్ద నిలిచింది. దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కొత్త ఏడాదిలో మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేస్తున్నారు. ఇటీవలి ఒడిదొడుకులు దీనికి రుజువు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,844.20 పాయింట్లు లేదా 2.32 శాతం క్షీణించి 77,378.91 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 573.25 పాయింట్లు లేదా 2.38 శాతం పతనమై 23,431.50 దగ్గర స్థిరపడింది. దీంతో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఒడిదొడుకులకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు మార్కెట్లను నడిపిస్తాయన్న అభిప్రాయాలూ ఉన్నాయి. ఇక డాలర్‌తో పోల్చితే అంతకంతకూ పడిపోతున్న రూపాయి మారకం విలువ.. మార్కెట్ లాభాలను ఆవిరిచేస్తున్నది. దీంతో రూపీ పెరిగితే మార్కెట్లకు కలిసిరానున్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,100 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,800-24,100 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

**నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 573.25 పాయింట్లు లేదా 2.38 శాతం పతనమై 23,431.50 దగ్గర స్థిరపడింది. దీంతో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఒడిదొడుకులకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు మార్కెట్లను నడిపిస్తాయన్న అభిప్రాయాలూ ఉన్నాయి.**

# కార్చిచ్చు వేళ అందినకాడికి దోచుకుంటున్న దొంగలు..




అమెరికాలో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది. ఈ వైల్డ్‌ఫైర్ కారణంగా అమెరికాలోని సంపన్నుల నగరంగా పేరొందిన లాస్ ఏంజెల్స్ మరభూమిని తలపిస్తోంది. బీభత్సం సృష్టిస్తోంది. ఈ వైల్డ్‌ఫైర్ కారణంగా అమెరికాలోని సంపన్నుల నగరంగా పేరొందిన లాస్ ఏంజెల్స్ మరభూమిని తలపిస్తోంది. ఖరీదైన ఇళ్లు, కార్లు, విలువైన సామగ్రి మంటల్లో కాలిబూడిదవుతున్నాయి. చాలా మంది ధనవంతులు, సెలబ్రిటీలు తమ సామాన్లు, కార్లను ఇళ్లలోనే వదిలేసి బతుకుజీవుడా అంటూ సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. ఈ విపత్తును కొందరు అవకాశంగా చేసుకొని దోపిడీలకు పాల్పడుతుండటం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది.

బిలియనీర్లు, హాలీవుడ్ స్టార్స్ వదిలేసి వెళ్లిన ఇళ్లను దోపిడీ దొంగలు దోచుకుంటున్నారు. ఇప్పుడు స్థానిక పోలీసులకు ఇది ఓ సవాల్‌గా మారింది. కార్చిచ్చు కారణంగా జనాలను రక్షించడంతోపాటు ఇటు దొంగతనాలను అరికట్టాల్సి రావడంతో తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటి వరకూ దొంగతనాలకు పాల్పడుతున్న 29 మందిని అరెస్ట్ చేశారు. అందులోని ఓ వ్యక్తి పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఏకంగా అగ్నిమాపక సిబ్బంది వేషం ధరించి మరీ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వారందరినీ అరెస్ట్ చేశారు. దొంగతనాలను అరికట్టేందుకు షరీఫ్ డిపార్ట్‌మెంట్ గస్తీలను నిర్వహిస్తోంది.

**24కు పెరిగిన కార్చిచ్చు మృతులు**

వేగంగా వీస్తున్న గాలులతో మంటలు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో వేలాది ఇండ్లు కాలి బూడిదవుతున్నాయి. లక్షల కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లుతోంది. ప్రాణనష్టం సైతం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం.. కార్చిచ్చులో మరణించిన వారి సంఖ్య 24కు పెరిగింది. మరణించిన వారిలో అత్యధికంగా ఏటోన్ ఫైర్‌లోనే 16 మంది కాగా, పాలిసేడ్స్‌లో 8 మంది ఉన్నారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇక ఈ అగ్ని ప్రమాదాల్లో సుమారుగా 16 మంది తప్పిపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. మంటల ధాటికి ఇప్పటి వరకూ 12,000 నిర్మాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అంతేకాదు, పాలిసేడ్స్‌లో 23,707, ఏటోన్‌లో 14,117ఎకరాలు, కెన్నెత్‌లో 1,052, ముర్రెట్‌లో 779 ఎకరాలు దగ్ధమైనట్లు పేర్కొంది.



# భూ కేంద్రంలో మరో పొర.. ఆ రహస్య నిర్మాణం ఏమై ఉంటుంది?

భూమి అనేక పొరలతో కూడిన అంతుబట్టని అద్భుత నిర్మాణం. అత్యంత సంక్లిష్టమైన ఈ నిర్మాణాన్ని సైంటిస్టులు ప్రధానంగా నాలుగు (క్రస్ట్, మాంటెల్, ఔటర్ కోర్, ఇన్నర్ కోర్) పొరలుగా విడగొట్టారు. నాలుగు కాదు..ఐదో పొర కూడా ఉందని గత కొంత కాలంగా ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీ సైంటిస్టులు చెబుతున్నారు.

భూమి అనేక పొరలతో కూడిన అంతుబట్టని అద్భుత నిర్మాణం. అత్యంత సంక్లిష్టమైన ఈ నిర్మాణాన్ని సైంటిస్టులు ప్రధానంగా నాలుగు (క్రస్ట్, మాంటెల్, ఔటర్ కోర్, ఇన్నర్ కోర్) పొరలుగా విడగొట్టారు. నాలుగు కాదు..ఐదో పొర కూడా ఉందని గత కొంత కాలంగా ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీ సైంటిస్టులు చెబుతున్నారు.

అయితే ఇందుకు సంబంధించి శాస్త్రీయ ఆధారాలు లభ్యమయ్యాయని వారి పరిశోధన పేర్కొన్నది. 'జర్నల్ ఆఫ్ జియోగ్రఫికల్ రీసెర్చ్' ప్రచురితమైన కథనం ప్రకారం, భూమి పొరల్లో కేంద్ర భాగమైన 'ఇన్నర్ కోర్'లో అదనంగా మరో పొర ఉందని శాస్త్రవేత్తల పరిశోధన చెబుతున్నది. ఇన్నర్ కోర్ లోతుల్లో ఉన్న మరో పొర ఇనుము-నికెల్ లోహ మిశ్రమంతో కూడి ఉందని గుర్తించారు. భూకంపం సంభవించాక.. శక్తి తరంగాలు, భూకంప తరంగాలు భూమిలో ఎలా ప్రయాణిస్తున్నాయన్న దానిపై సైంటిస్టులు అధ్యయనం చేస్తున్నారు.

ఈ తరంగాలు వేర్వేరు దిశల్లో వేర్వేరు వేగాలతో పయనిస్తున్న సంగతిని గుర్తించారు. అంతర్గత కేంద్రం (కోర్)లో ఒకటికి బదులు రెండు పొరలు ఉండటం వల్లే ఇది సాధ్యమవుతుందని సైంటిస్టులు చెబుతున్నారు. మానవులు సహా జంతు జీవ జాలమంతా నివసిస్తున్న బయట పొరను 'క్రస్ట్'గా పిలుస్తారు. దీని కింద ఉన్నది 'మాంటిల్'. ఇక భూమి కేంద్ర భాగాన్ని 'కోర్'గా పేర్కొన్నారు. దీనిని ఇన్నర్, ఔటర్..అనే రెండు భాగాలుగా విడగొట్టారు. భూ అయస్కాంత శక్తి ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నది.

# అమెరికా వలసదారుల దేశం



అమెరికా ఒక వలసదారుల దేశమని, ఇక్కడ చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దేశీయ విధానాల సలహాదారు, భారత సంతతి అమెరికన్ నీరా టాండన్ పేర్కొన్నారు.

అమెరికా ఒక వలసదారుల దేశమని, ఇక్కడ చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దేశీయ విధానాల సలహాదారు, భారత సంతతి అమెరికన్ నీరా టాండన్ పేర్కొన్నారు. భారతీయులు ఎక్కువగా పొందే హెచ్1బీ వీసాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. 'అమెరికా ఒక వలసవాద దేశం. ఇక్కడ చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు ఉందనే విషయాన్ని వలస విధానంపై జరుగుతున్న చర్చలో విస్మరిస్తున్నారు' అని ఆమె పేర్కొన్నారు. 'భారతీయ అమెరికన్లపై ప్రదర్శిస్తున్న ద్వేషంపై నేను స్పందించినప్పుడు నాపైనా ద్వేషపూరిత ట్వీట్లు చేశారు. నేను భారత్‌కు తిరిగి వెళ్లిపోవాలని మాట్లాడుతున్నారు. భారతీయ అమెరికన్లను లక్ష్యంగా చేసుకొని కొందరు మాటల దాడి చేస్తుంటే ట్రంప్ మౌనం పాటించడం సరికాదు. భారత అమెరికన్లు, ప్రత్యేకించి రిపబ్లికన్ పార్టీలో ఉన్నవారు ఈ ద్వేషానికి వ్యతిరేకంగా గళమెత్తాలి' అని ఆమె అన్నారు.

**'అమెరికా ఒక వలసవాద దేశం. ఇక్కడ చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు ఉందనే విషయాన్ని వలస విధానంపై జరుగుతున్న చర్చలో విస్మరిస్తున్నారు' అని ఆమె పేర్కొన్నారు. 'భారతీయ అమెరికన్లపై ప్రదర్శిస్తున్న ద్వేషంపై నేను స్పందించినప్పుడు నాపైనా ద్వేషపూరిత ట్వీట్లు చేశారు. నేను భారత్‌కు తిరిగి వెళ్లిపోవాలని మాట్లాడుతున్నారు.**

# పాకిస్థాన్‌కు జాక్‌పాట్!



ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతల్లో ఒకటైన సింధు లోయ నాగరికతలో అంతర్భాగమైన చారిత్రక సింధు నది ఇప్పుడు స్వర్ణ గంగగా మారింది. ఈ నది ఇప్పుడు పాకిస్థాన్‌కు బంగారు రాశులిచ్చే కల్పవల్లిగా మారింది.

ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతల్లో ఒకటైన సింధు లోయ నాగరికతలో అంతర్భాగమైన చారిత్రక సింధు నది ఇప్పుడు స్వర్ణ గంగగా మారింది. ఈ నది ఇప్పుడు పాకిస్థాన్‌కు బంగారు రాశులిచ్చే కల్పవల్లిగా మారింది. ఈ నదిలో ఎవరూ ఊహించనంత బంగారు నిక్షేపాలు దాగి ఉన్నట్టు పాక్ మీడియా ఇటీవల వెల్లడించింది. వాటి విలువ పాకిస్థాన్ కరెన్సీలో రూ.60 వేల కోట్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.18,500 కోట్లు) ఉండవచ్చని మీడియా కథనాలు వెలువడ్డాయి.

పంజాబ్ ప్రావిన్సులో ప్రవహించే సింధు నదిలో బంగారంతోపాటు ఇతర విలువైన ఖనిజ నిక్షేపాలు ఉన్నట్టు పత్రికలు తెలిపాయి. పాకిస్థాన్‌కు ఉత్తరం వైపున ఉన్న హిమాలయాల నుంచి వేగంగా వస్తున్న నదీ ప్రవాహంలోకొట్టుకువస్తున్న బంగారు రేణువులు నది ఒడ్డుకు చేరుకుంటున్నాయని పత్రికలు తెలిపాయి. హిమాలయాల నుంచి సింధు నది రవాణా చేస్తున్న బంగారు నిల్వలు దాదాపు 32.6 మెట్రిక్ టన్నులు ఉంటాయని పాకిస్థాన్‌కు చెందిన పార్లమెంట్ టైమ్స్ దినపత్రిక వెల్లడించింది. ఈ బంగారు నిక్షేపాలు 32 కిలోమీటర్లు విస్తరించి ఉన్నాయని తెలిపింది.

# ఏఐ రోబో గర్ల్‌ఫ్రెండ్..

**మగవారి ఒంటరితనాన్ని దూరం చేస్తుందట!**

హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ మూవీ 'హర్'ను తలపిస్తూ అమెరికా టెక్ కంపెనీ ఏఐ రోబో గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకొచ్చింది. దీని ధర కేవలం రూ.1.5 కోట్లు(సుమారుగా 1,75,000 డాలర్లు). అచ్చు గుద్దినట్టు మనుషులను పోలి ఉండటమే కాదు, మనిషిని..రోబోను వేరు చేయలేనంతగా ఇది మనుషుల్లో కలిసిపోతుందట.

హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ మూవీ 'హర్'ను తలపిస్తూ అమెరికా టెక్ కంపెనీ ఏఐ రోబో గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకొచ్చింది. దీని ధర కేవలం రూ.1.5 కోట్లు(సుమారుగా 1,75,000 డాలర్లు). అచ్చు గుద్దినట్టు మనుషులను పోలి ఉండటమే కాదు, మనిషిని..రోబోను వేరు చేయలేనంతగా ఇది మనుషుల్లో కలిసిపోతుందట. పురుషుల ఒంటరితనాన్ని దూరం చేయగల సహచరిణిగా ఈ రోబో ఉండగలదని దీన్ని తయారుచేసిన 'రియల్ బోటిక్స్' కంపెనీ చెబుతున్నది.

లాస్ వెగాస్‌లో జరుగుతున్న '2025-కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్' షోలో తాము అభివృద్ధి చేసిన 'ఆరియా' రోబో గర్ల్‌ఫ్రెండ్‌ను రియల్‌బోటిక్స్ ఆవిష్కరించింది. దీని గురించి కంపెనీ సీఈవో ఆండ్రూ కిగ్వెల్ మాట్లాడుతూ, 'పురుషుల ఒంటరితనాన్ని దూరం చేయగలిగేది, మనుషుల నుంచి వేరు చేయలేని విధంగా ఉండేలా ఓ రోబోను తీసుకురావాలనుకున్నాం' అని అన్నారు. ఇంతవరకు ఎవ్వరూ చేయని విధంగా భావోద్వేగాలను పంచుకునే ఒక రియలిస్టిక్ రోబోను తయారుచేశామని ఆయన అన్నారు. సహచరణిగా 'ఆరియా' కొంత మందికి మనోహరమైనది, మరికొంత మందికి భయంకరమైనదని కిగ్వెల్ చమత్కరించారు.

# ఫేస్‌ప్యాక్ వేసుకునేప్పుడు.. ఈ తప్పులు చేయకూడదు..!





అందంగా, ఆకర్షణీయంగా కనిపించాలని.. ప్రతి ఒక్క అమ్మాయి, మహిళ కోరుకుంటుంది. వారి సౌందర్యాన్ని రెట్టింపు చేసుకోవడానికి, వారి అందాన్ని కాపాడుకోవడానికి ఏవేవో స్కిన్‌కేర్ రొటీన్స్ ఫాలో అవుతుంటారు. ఎక్కువమంది ఫాలో అయ్యే.. బ్యూటీకేర్ రొటీన్ ఫేస్ మాస్క్‌లు. వారి అందానికి మెరుగులు పెట్టడానికి.. ఇంట్లో దొరికే సహజమైన వస్తువులతోనే.. ఫేస్‌మాస్క్‌లు వేసేస్తూ ఉంటారు. అయితే, ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేసే కొన్ని పొరపాట్ల కారణంగా దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేయకూడని 5 పొరపాట్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

ప్యాచ్ టెస్ట్ చేయట్లేదా.. కొత్తరకం ఫేస్‌మాస్క్ అప్లై చేసేముందు.. ప్యాచ్ టెస్ట్ కచ్చితంగా చేసుకోవాలని నిపుణులు అంటున్నారు. ఒకరికి బాగా పనిచేసే.. ఫేస్ ప్యాక్ మరొకరికి పడకపోవచ్చు. దానిలో పదార్థాలు అలెర్జీ, చికాకు కలిగించవచ్చు. మీరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసేముందు.. ఏదైనా చిన్న ప్రాంతంలో ప్యాచ్ టెస్ట్ చేయడం మర్చిపోకండి.




రాగులతో ఇలా మాస్క్ వేసుకుంటే.. మొటిమలు మాయం అవుతాయ్, పిగ్మెంటేషన్ కూడా దూరం అవుతుంది..! తరచూ ఫేస్ ప్యాక్ వేస్తున్నారా.. కొంతమంది అందంగా కనిపించాలని తరచూ ఫేస్ ప్యాక్స్ వేస్తుంటారు. అయితే వీటిని తరచుగా అప్లై చేస్తే.. ఓవర్ ఎక్స్‌ఫోలియేషన్ అవుతుంది. దీనికారణంగా చర్మం పొడిబారుతుంది, కొన్నిసార్లు చికాకు కూడా కలిగిస్తుంది. . ఓవర్-ఎక్స్‌ఫోలియేషన్ చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. అతి ఏదైనా హాని చేస్తుందని గుర్తుంచుకోండి.

ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. కొంతమంది ముఖం శుభ్రం చేసుకోకముందే.. ఫేస్‌ప్యాక్ అప్లై చేస్తుంటారు. మీ ముఖాన్ని సరిగ్గా శుభ్రం చేసుకోకుండా.. ప్యాక్ అప్లై చేస్తే.. ఉత్పత్తి సమర్థవంతంగా చర్మంలోని వెళ్లదు. దీనివల్ల ప్యాక్ ఎఫెక్టివ్‌గా పనిచేయదు. ఏదైనా ఫేస్ ప్యాక్ వేసుకునే ముందు మీ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం మర్చిపోవద్దు.

ప్యాక్‌వేసి ఎక్కువసేపు ఉంచుకోవద్దు.. కొందరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసి.. ఎక్కువసేపు ఆరనిస్తారు. ఇలా చేస్తే.. చర్మానికి చికాకు కలిగిస్తుంది. అంతేకాదు, చర్మంలోని సహజ నూనెలు కోల్పోతాయి. మీరు ప్యాక్ ఆరిన వెంటనే శుభ్రం చేయడం చాలా ముఖ్యం.

# ఈ ఆసనాలు చేస్తే సైనస్ తగ్గుతుందట..







సైనస్ ఉంటే ముక్కు మూసుకుపోయి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటుంది. ఇది చలికాలంలో మరింత ఎక్కువ అవుతుంది. అలాంటి సమస్యకి చెక్ పెట్టాలంటే ఈ ఆసనాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి. మన శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే మనం హెల్దీగా ఉండగలం. కానీ, కొన్ని సమస్యల కారణంగా శ్వాస సమస్యలు వస్తాయి. అందులో సైనస్ కూడా ఒకటి. దీని వల్ల ముక్కు రంధ్రాలు మూసుకుపోతాయి. దీనిని అస్సలు తేలిగ్గా తీసుకోలేం. కానీ కొన్ని యోగాసనాలతో సైనస్ సమస్యని పరిష్కరించుకోవచ్చు. సేతు బంధాసనం.. ఇది బ్రిడ్జ్ పోజ్ అని చెప్పొచ్చు. దీనిని చేయడం వల్ల బ్యాక్, కాళ్ళను బలంగా చేస్తుంది. మీ గొంతు, ఛాతీని క్లియర్ చేస్తుంది. మూసుకుపోయిన ముక్కు నుండి ఉపశమనం పొందేలా చేస్తుంది. ప్రాణాయామం.. ఇందులో ముఖ్యంగా అనులోమ, విలోమ, కపాలభాతి వంటి ప్రాణాయామ పద్ధతులు నాసికా రంధ్రాలను క్లియర్ చేస్తాయి. వీటిని చేయడం వల్ల శ్వాస ప్రక్రియలు నియంత్రిస్తాయి. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది. దీంతో ఆక్సిజన్ సరఫరా పెరిగి సమస్యకి పరిష్కారం లభిస్తుంది. భుజంగాసన.. ఇది మీ ఛాతీని ఎక్స్‌పాండ్ చేసి సైనస్ సమస్యల నుండి రిలాక్స్ చేసే నాగు పాము భంగిమ. దీనిని చేయడం వల్ల ఛాతీ ఎక్స్‌పాండ్ అయి వెన్నెముకని బలంగా చేసి వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఛాతీలో ఇబ్బంది తగ్గడంతో సైనస్ కూడాతగ్గుతుంది. పర్వతాసన.. ముక్కు రంధ్రాలను క్లియర్ చేసి మంట నుండి రిలాక్స్ చేసేలా చేస్తుంది. దీనిని చేయడం వల్ల భుజాలు, చేతులని చాచి చేయొచ్చు. దీని వల్ల సైనస్ వంటి సమస్యలు దూరమవుతాయి.

# తిన్న తర్వాత సోడా కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా..





చాలా మందికి బిర్యానీ తింటూ కూల్ డ్రింక్స్ తాగడం అలవాటు. దీని వల్ల కడుపులో హాయిగా ఉందనుకుంటారు. కానీ, కొన్ని సమస్యలున్నాయి. అవేంటో తెలుసుకోండి. తిన్న తర్వాత సోడా, కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా.. జాగ్రత్త.. ఏదైనా హెవీగా భోజనం చేసినప్పుడు చాలా మంది సోడా, కూల్ డ్రింక్స్ తాగడం చేస్తుంటారు. లేదా నిమ్మకాయ సోడాలో ఉప్పు కలిపి తాగుతారు. దీని వల్ల కడుపులో కాస్తా రిలాక్స్‌గా ఉన్నట్లుగా త్రేన్పులు వస్తాయి. అప్పటికప్పుడు రిలాక్స్‌గా ఫీల్ అవుతారు. కానీ, తర్వాత కొన్ని సమస్యలొస్తాయని చెబుతున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకోండి.

సోడా తాగితే.. భోజనం చేశాక సోడా తాగితే ఎక్కువగా తినాలనే కోరికలు తగ్గుతాయి. వెంటనే కడుపులో పేరుకుపోయిన గ్యాస్ పోయినట్టుగా అనిపిస్తుంది. కానీ, ఇది తాత్కాలికంగా మాత్రమే. తిన్నాక సోడా తాగితే గ్యాస్ పెరుగుతుంది. దీంతో పాటు చాలా సమస్యలొస్తాయి.




గ్యాస్ పెరిగితే.. కడుపులో గ్యాస్ పెరిగితే పొట్ట నొప్పి వస్తుంది. ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా అనిపిస్తుంది. దీంతో కూర్చోలేరు, నించోలేరు ఇబ్బందిగా ఉంటుంది. అదే విధంగా కొంతమందికి గుండెల్లో మంట, మలబద్ధకం, త్రేన్పులు, వెన్నునొప్పి వీటితో పాటు ఛాతీ నొప్పి కూడా వచ్చే అవకాశం ఉంది.

జ్యూసెస్.. ఇక కొంతమంది, అదే విధంగా తిన్న తర్వాత జ్యూస్ కూడా తాగుతారు. ఇలా తాగడం కూడా అస్సలు మంచిది కాదు. దీని వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దీంతో బరువు కూడా పెరుగుతారు. అందుకే, వీటిని తాగకపోవడమే మంచిది. ఏం తాగాలి.. తిన్న తర్వాత వేడినీరు తాగడం మంచిది. భోజనం మధ్యలో నీరు తాగొద్దు. తిన్న తర్వాత కాసేపటికి గోరువెచ్చని నీరు, జీలకర్ర నీరు తాగడం మంచిది. మీకు ఏం తాగడం ఇష్టం లేకపోతే కాసేపటి తర్వాత గోరువెచ్చని నీరు తాగండి. దీంతో తిన్న ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. వీలైతే హెర్బల్ టీలు కూడా తాగొచ్చు.

# గుండెకు చాలా మంచిది



ఫైబర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బరువును కంట్రోల్‌లో ఉంచడంలో, జీర్మక్రియ సక్రమంగా పనిచేయడానికి ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుంది. రోజూవారీ ప్రతిపాదించిన ఫైబర్ తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, ఫైబర్స్ గట్ మైక్రోబయోటాను మీడియేట్ చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో రకరకాలు ఉండొచ్చు గానీ ప్రధానమైనవి నీటిలో కరిగేది, నీటిలో కరగనిది. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. ఇది కూరగాయలు, విత్తనాలు, దంపుడు బియ్యం, బార్లీ, ఓట్స్ వంటి వాటితో లభిస్తుంది. నీటిలో కరగని ఫైబర్ కాస్త గట్టిగా ఉంటుంది. లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. ఇది విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ మన డైట్‌లో తీసుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గుతారు.. ఫైబర్స్ మన శరీరంలోని గట్ బాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. ఫైబర్ రిచ్ డైట్ మన కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. త్వరగా ఆకలి వేయకుండా నియంత్రిస్తుంది.. తద్వారా అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంటాం. ఫైబర్ శరీరంలోని కొవ్వు త్వరగా కరగడానికి సహాయపడుతుంది, బెల్లీ ఫ్యాట్ తగ్గుతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది.. ఫైబర్ రిచ్ డైట్ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది, ఎందుకంటే మానవ శరీరం ఫైబర్‌ను గ్రహించుకోలేదు, విచ్ఛిన్న చేయలేదు. ఇది కార్బోహైడ్రేట్ల కారణంగా.. రక్తంలో పెరిగే చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చూస్తూ రక్తంలోకి గ్లూకోజు నెమ్మదిగా వెళ్లేలా చేస్తుంది. వైద్యులు సాధారణంగా 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు ప్రతిరోజూ 22-35 గ్రాముల ఫైబర్ తీసుకోవాలని సిఫార్సు చేస్తారు.






గుండెకు మంచిది.. ఫైబర్ రిచ్ డైట్ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. నీటిలో కరగని ఫైబర్ . లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. కరగని ఫైబర్ ఎక్కువగా.. విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ హైపర్‌టెన్షన్‌ను, శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది.. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చిక్కుళ్లలో లభించే ఫైబర్ కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. రెగ్యులర్ ప్రేగు కదలికలు సంభావ్య హానికరమైన పదార్థాలు పెద్దప్రేగు లైనింగ్‌తో సంబంధంలో ఉండే సమయాన్ని తగ్గిస్తాయి, ఇది కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎంత తీసుకోవాలి.. ఫైబర్ అవసరం జీర్ణ వ్యవస్థ పరిమాణాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. పెద్దగా ఉంటే ఎక్కువ ఫైబర్ కావాలి. ఉదాహరణకు- 50 కిలోల బరువు ఉన్నవారికి రోజుకు 20-25 గ్రాములు అవసరం. అదే 75 కిలోల బరువుంటే సుమారు 30-35 గ్రాములు కావాలి.

# వదులైన బట్టలు వేసుకుంటే..




ఒకప్పుడు బట్టలు టైట్‌గా ఉంటే ఫ్యాషన్. కానీ, ఎప్పటికప్పుడు ట్రెండ్స్ మారుతుంటాయి. కాబట్టి, ప్రజెంట్ కాస్తా లూజ్‌గా ఉండే డ్రెస్సెస్‌ని కూడా ట్రై చేస్తున్నారు.

వదులైన బట్టలు వేసుకుంటే స్టైల్‌తో పాటు ఈ లాభాలు కూడా.. నిజానికి లూజ్‌గా ఉండే బట్టలు అంటే అంతగా ఇష్టపడరు. దీని వల్ల తమ లుక్స్ అతగా బాగోవని అనుకునేవారు. కానీ, ఇప్పుడు చాలా మంది కంఫర్ట్‌నెస్‌ని కోరుకుంటారు. సెలబ్రిటీలు సైతం వదులుగా ఉండే బట్టల్ని స్టైల్ చేసి పోజులివ్వడంతో చాలా మంది లూజ్‌గా ఉండే బట్టల్ని వేసుకుంటున్నారు. మీరు ఇందుకోసం మళ్ళీ షాపింగ్ చేయాల్సిన అవసరం లేదు. మీ ఇంట్లో వారి బట్టల్ని స్టైల్ చేయొచ్చు. అందుకోసం ఏ టిప్స్ పాటించాలో చూద్దాం. లూజ్ ప్యాంట్స్.. లూజ్ ప్యాట్స్‌ని కాస్తా టైట్‌గా ఉండే టాప్స్, ఫన్నీ షర్ట్స్, క్రాప్ టాప్‌తో మ్యాచ్ చెయొచ్చు. అదే విధంగా.. లూజ్‌గా ఉన్న ప్యాట్స్ వేసుకున్నప్పుడు వాటిపైకి షూస్ వేసుకుంటే మంచి లుక్ వస్తుంది.



కుర్తీ.. మీరు లూజ్‌గా ఉండే కుర్తీలు కూడా వేసుకోవచ్చు. ఈ కుర్తీని స్టైల్ చేసే ముందు మీకు సెట్ అవుతుందో లేదో తెలుసుకోండి. అదే విధంగా, కొన్ని మెటీరియల్స్ కుర్తీలు, కాటన్ కుర్తీలు అందరికీ సెట్ కాకపోవచ్చు. కాబట్టి, కుర్తీని సెలక్ట్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు.

బీచ్ లుక్.. లూజ్‌గా ఉన్న డ్రెస్సెస్ మంచి బీచ్ లుక్‌ని కూడా ఇస్తాయి. ఇందుకోసం లూజ్ మ్యాక్సీ డ్రెస్ వేసుకోవచ్చు. పార్టీ లుక్ ఇవ్వడానికి బెల్ట్, బూట్స్‌తో దీనిని పేర్ అప్ చేయొచ్చు. అదే విధంగా, షార్ట్ ప్యాంట్, లూజ్ టీ షర్ట్స్, మినీ టిప్స్, షర్ట్స్ స్టైల్ చేయొచ్చు.




లూజ్ టీ షర్ట్.. లూజ్ టీ షర్ట్ ఎంత కంఫర్ట్‌గా ఉంటుందో అంతే ఫ్యాషన్‌గా కూడా కనిపిస్తుంది. వదులుగా ఉండే టీ షర్ట్స్ క్యాజువల్ లుక్‌ని ఇస్తుంది. వీటికి మ్యాచింగ్‌గా మీరు చక్కని షార్ట్స్ వేసుకోవచ్చు. బ్యాగీ ప్యాంట్స్‌కి కూడా బానే ఉంటాయి. కార్గో ప్యాంట్స్ కూడా చక్కని ఎలివేషన్‌ని ఇస్తాయి.

లూజ్ షర్ట్.. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకోవాలంటే ముందుగా మీకు లూజ్ షర్ట్ ఉండాలి. అయితే, వాటిని మీరు వేసుకునేందుకు లోపలై సరైన ఇన్నర్స్ వేసుకోవాలి. అది మీ బాడీని మొత్తం కవర్ చేయాలి. తర్వాత ఈ షర్ట్‌ని స్కిన్నీ ఫిట్ జీన్స్, స్కర్ట్స్, ప్యాంట్స్‌తో పేర్ అప్ చేయొచ్చు. వీటిని ఎలివేట్ చేయాలంటే మంచి బెల్ట్, బూట్స్ వేసుకోండి. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకున్నప్పుడు కొన్ని విషయాలను గుర్తుపెట్టుకోవాలి. మంచి కలర్ కాంబినేషన్స్ ఫాలో అవ్వాలి. ఎంచుకున్న డ్రెస్సెస్‌కి సరిపోయే షూ, యాక్సెసరీస్ తీసుకోవాలి. మేకప్ కూడా డీసెంట్‌గా ఉండాలి.

లూజ్ బట్టలతో లాభాలు.. టైట్‌గా ఉండే డ్రెస్సెస్ కంటే లూజ్‌గా ఉండే బట్టలు వేస్తే చర్మ సమస్యలు రావు. చర్మానికి వెంటిలేషన్ అందుతుంది. చెమట ఎక్కువగా రాదు. దీంతో చెమట వాసన రాదు. ఇబ్బంది కూడా ఉండదు.

# పెళ్లికి ముందు ఈ పనులు చేయాల్సిందే..






పెళ్ళి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యం. ఈ ఘట్టం ముందు కొన్ని పనులు చేయడం చాలా ముఖ్యం. అవేంటో తెలుసుకోండి.

ప్రతి జీవితంలోనూ ఒకరు తోడుగా ఉండడం చాలా ముఖ్యం. అప్పుడే జీవితం ఆనందమయమవుతుంది. అందుకే ఓ వయసు వచ్చాక తల్లీదండ్రులు పిల్లలకి పెళ్ళిళ్ళు చేసేస్తారు. అయితే, పెళ్ళి చేసే ముందు కొన్ని పనులు తప్పకుండా చేయడం మంచిది. అలాంటి పనులతో జీవితాన్ని హ్యాపీగా ఆస్వాదించొచ్చు. అవేంటో తెలుసుకోండి.

సెల్ఫ్ లవ్.. మిమ్మల్ని మీరు ఎంత లవ్ చేసుకుంటారో మీ చుట్టూ ఉన్నవారు కూడా మిమ్మల్ని అంత లవ్ చేస్తారు. కాబట్టి, ఎక్కువగా మిమ్మల్ని మీరు ప్రేమించుకునేలా చూడండి. అడ్వెంచర్స్.. లైఫ్‌లో ప్రతి ఒక్క విషయాన్ని ఆస్వాదించాలి. అందుకోసం మీరు మీ కంఫర్ట్ జోన్‌లోనే వీలైనన్నీ అడ్వెంచర్స్ చేయడం చాలా ముఖ్యం. అందుకే అడ్వెంచర్స్ చేసేయండి. డబ్బు.. అదే విధంగా మ్యారేజ్‌కి ముందు మీకంటూ కొద్దిగా మనీ సేవ్ చేసుకోవడం చాలా ముఖ్యం. సెల్ఫ్ ఇండిపెండెంట్‌గా ఉండేందుకు జాబ్, బిజినెస్ చేయడం చాలా ముఖ్యం. దీని వల్ల మీకంటూ కాస్తా డబ్బు ఉంటుంది.




సామాజిక సేవ.. వీలైనంత వరకూ కొద్దిగానైనా సాజిక సేవకి టైమ్ కేటాయించండి. దీని కోసం మీరు వాలంటీర్‌గా కూడా పనిచేయొచ్చు. అది ఏ రూపంగా అయినా సరే సామాజిక సేవ చేయడం ముఖ్యమని గుర్తుపెట్టుకోండి. టైమ్ స్పెండ్.. అదే విధంగా, స్నేహితులు, బంధువులతో వీలైనంతత వరకూ ఎక్కువ సమయాన్ని గడపండి. వీలైతే మ్యారేజ్ అయ్యాక కూడా ఈ రిలేషన్‌ని కంటిన్యూ చేయండి. దీని వల్ల మీ రిలేషన్ గ్యాప్ రాకుండా ఉంటుంది. ఇష్టపడే పనులు.. అదే విధంగా, మీకు ఇష్టమైన పనులు చేయండి. దీని వల్ల ప్రతి దాన్ని ఆస్వాదించిన వారవుతారు. అదే విధంగా ఏదైనా నేర్చుకోవడానికి ట్రై చేయండి. చాలా కళలు ఉన్నాయి. కొత్త విషయాలు నేర్చుకోండి. ఇవి జీవితంలో ఏదైనా టైమ్‌లో హెల్ప్ అవుతాయి. హెల్త్.. ఈ టైమ్‌లో మీ హెల్త్‌పై కూడా కేర్ తీసుకోండి. మానసిక, శారీరకంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోండి. మంచి హెల్దీ ఫుడ్ తీసుకోండి. రెగ్యులర్‌గా వర్కౌట్ చేయండి. హ్యాపీగా నిద్రపోండి. సింగిల్ జర్నీ.. జీవితంలో ఒంటరిగా ప్రయాణించడం అనేది ప్రతి ఒక్కరూ కూడా ఎక్స్‌పీరియెన్స్ చేయాలి. దీని వల్ల ఎలాంటి పరిస్థితినైనా ఒంటరిగా ఎదుర్కొనే శక్తి మీకు అందిస్తాయి. అందుకే కచ్చితంగా ఒంటరిగా ప్రయాణాలు చేసి చూడండి. అదే చాలా వరకూ హ్యాపీనెస్ ఇస్తుంది.



# ఆ ఉద్యోగులకు ఒక్కొక్కరికీ రూ.25 వేలు

## అర్హులైన రెగ్యులర్ సిబ్బందికి రూ. 25 వేల చొప్పున దసరా అడ్వాన్స్

**తెలంగాణ:** అతిపెద్ద పండగ అయిన బతుకమ్మ, దసరా అంటే చాలా మందికి ఎంతో ప్రత్యేకం. ఏడాది పొడవునా పండగలు ఉన్నప్పటికీ.. తెలంగాణలో ఈ పండగలకు ఉండే క్రేజే వేరు. పల్లెలు వదిలేసి పట్నాలకు వలస వెళ్లిన వారు కూడా ఈ పండగలకు సొంతూరికి వచ్చి.. కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో జరుపుకుంటారు. ఇక ఈ దసరా పండగ సందర్భంగా.. సింగరేణి ఉద్యోగులకు ఆ సంస్థ యాజమాన్యం గుడ్ న్యూస్ చెప్పింది. ఉద్యోగులకు సంబంధించి సింగరేణి యాజమాన్యం కీలక ప్రకటన చేసింది. దసరా పండుగను పురస్కరించుకుని తమ ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ చెల్లించాలని నిర్ణయించింది. ఈ మేరకు శనివారం రోజున సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణిలో పని చేస్తున్న ఉద్యోగులకు పండగ అడ్వాన్స్ అందించాలని నిర్ణయం తీసుకుంది. రెగ్యులర్ ఉద్యోగులకు మాత్రమే కాకుండా.. తాత్కాలిక ఉద్యోగులకు కూడా ఈ పండగ అడ్వాన్స్ ఇవ్వనున్నట్లు తెలిపింది. అర్హులైన రెగ్యులర్ సిబ్బందికి రూ. 25 వేల చొప్పున దసరా అడ్వాన్స్ ఇవ్వాలని నిర్ణయించారు. అదే సమయంలో తాత్కాలిక కార్మికులకు రూ. 12,500 చొప్పున ఇవ్వనున్నట్లు సింగరేణి యాజమాన్యం తెలిపింది. ఈ మొత్తం డబ్బులను ఈ నెల 23వ తేదీన జమ చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ప్రతినిధులు ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి గుర్తింపు సంఘం యూనియన్ గౌరవాధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యం లో ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థకు సంబంధించిన అంశాలపై కీలక చర్చలు జరిపారు. సింగరేణి లాభాల వాటాను 35 శాతం చెల్లించాలని వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనికి రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించడం గమనార్హం.

# 'నా మరణ వాంగ్మూలం.. ఇక సెలవు'..

**తెలంగాణ:** ఉద్యమ సమయంలో డీఎస్పీ ఉద్యోగానికి రాజీనామా చేసిన నళిని.. తాను ఇక బతకలేనని ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టారు. గతంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆమెను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని భావించినప్పటికీ.. ఆమె సున్నితంగా తిరస్కరించారు. కాగా ప్రస్తుతం తన అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల గురించి వివరిస్తూ తన ఆఖరి కోరికలను ఆమె ఫేస్‌బుక్ పోస్టు ద్వారా తెలియజేశారు. 8 ఏండ్ల క్రితం సోకిన విలక్షణ కీళ్ల జబ్బు గత రెండు నెలలుగా టైపాయిడ్ , డెంగ్యూ,చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి. తట్టుకోలేక పోతున్నాను. 2018లో ఈ జబ్బు ప్రారంభం అయినప్పుడు ఇలాంటి స్థితియే ఏర్పడ్డపుడు, మొండి పట్టుదలతో ఏదో సాధించాలనే తపనతో హరిద్వార్ వెళ్లి రాందేవ్ బాబా పంచకర్మ సెంటర్‌లో నెలల తరబడి ఉంటూ నన్ను నేను బాగుచేసుకున్నాను. కానీ ఇప్పుడు నాకు అంత దూరం పోయేంత ఓపిక లేదు. నిరామయంలో చేరేంత డబ్బు లేదు. 25 ఏండ్ల క్రితమే నా శరీరం నాన్ స్టెరాయిడల్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్‌కు సెన్సిటివ్‌గా మారిపోయింది. నేను ఫార్మసిస్టును కూడా. కాబట్టి అలోపతి మందులకు ఎన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయో నాకు




బాగా తెలుసు. కనుక 30 లోపు ఉండాల్సిన ఫ్యాక్టర్ అత్యధికంగా 900కు చేరినా స్టెరాయిడ్స్ వాడకుండా ఆయుర్వేదమే వాడుతూ యోగ, ధ్యానం, వేదాధ్యయనం, యజ్ఞముల ద్వారా మామూలు మనిషిగా మీ అందరి ముందు కనిపించాను. కానీ గత కొన్ని నెలలుగా మళ్ళీ నాలో స్ట్రెస్ పెరుగుతూ వస్తుంది. దాని ప్రభావమే రకరకాల ఆరోగ్య రుగ్మతలు చుట్టుముట్టాయి. ఇంగ్లీష్ మందులను వాడక తప్పని పరిస్థితి. వాటి సైడ్ ఎఫెక్ట్స్ నా పరిస్థితిని ప్రమాద స్థాయికి చేర్చాయి. రాజీనామా ద్వారా నాటి ప్రభుత్వం పన్నిన పద్మవ్యూహంలోంచి బయట పడితే, డిపార్ట్మెంట్ నా వెన్నులో సస్పెన్షన్ అనే బల్లాన్ని కసి తీరా దింపింది. సహాయం చేసేవాడు కనిపించక నొప్పిని భరిస్తూనే 12 ఏళ్ల అజ్ఞాతవాసాన్ని అనుభవించాను. మహర్షి దయానందుని దయవల్ల ఒక చక్కని ఆధ్యాత్మిక మార్గాన్ని కనుగొని అందులో విశేషమైన కృషి చేస్తూ, యజ్ఞ బ్రహ్మగా సంస్థాపకురాలుగా ఎదిగి, హిందీ అభిమానులను కూడా సంపాదించుకొని, నా దారిని రహదారిగా పూలబాటగా మలచుకున్నాను. నళిని మళ్ళీ వికసించింది.

నాకేదో సహాయం చేస్తానని ప్రకటన చేశారు. వారిని కలిసి నా మనసులో మాట చెప్పాను. సస్పెన్షన్‌పై విచారణ చేయించి ఇన్నేండ్లు ఇవ్వకుండా ఎగ్గొట్టిన సబ్సిస్టెన్స్ అల్లోవెన్స్ లెక్క కట్టి( సుమారు 2 కోట్లు) ఇవ్వండి అని అడుగుతూ 16 పేజీల స్వీయ లిఖిత రిపోర్ట్‌ను ఇచ్చాను. వీలైతే వేద విద్యా కేంద్ర స్థాపనకు గ్రాంట్ కూడా ఇమ్మని అడిగాను. ( రెండోది వారి పార్టీ పాలసీ కి విరుద్ధం. నేను హిందూ కాకపోయి ఉంటే వెంటనే గ్రాంట్ శాంక్షన్ అయి ఉండేది). 6 నెలల తర్వాత నా పిటిషన్ పొజిషన్ కనుక్కుంటే చెత్త బుట్ట పాలైందని తెలిసింది. నా ఆఫీస్ కాపీని మళ్ళీ స్కాన్ చేసి పంపాను. దానిపై ఇప్పటి వరకు స్పందన లేదు. మీడియా మిత్రులకు విజ్ఞప్తి. నేను చస్తే ఎవరూ సస్పెండెడ్ ఆఫీసర్ అని రాయకండి. రిజైన్డ్ ఆఫీసర్, కవయిత్రి, యజ్ఞ బ్రహ్మ అని నన్ను సంభోదించండి. నా శరీరానికి జరగాల్సిన అంతిమ సంస్కారం వైదికంగా జరగాలి. బ్రతుకుండగా నన్ను తెలంగాణ పోరాట విషయంలో ఏ నాయకుడు సన్మానించలేదు. నేను చనిపోయాక అంటే పోస్టుమస్ అవార్డులు, రివార్డులు ఇవ్వడానికి బయలుదేరే రాష్ట్ర నాయకులకు ఒక వినతి. బ్రతుకుండగా నన్ను పట్టించుకొని మీరు రాజకీయ లబ్ధి కోసం నా పేరును వాడుకోవద్దు.

నా పేరు పై ఉన్న ఒక్కగానొక్క ఇంటి స్థలం VYPSకు చెందుతుంది. బ్రతుకుండగా దేశ ప్రధానిని కలవలేక పోయాను. వారు కరుణామయులు. నా మరణానంతరం వారు నా లక్ష్య సాధన కోసం ఏమైనా ఇవ్వాలి అనుకుంటే మా వేదామృతం ట్రస్ట్‌కు ఇవ్వవలసిందిగా మనవి. నా జీవితపు అంతిమ లక్ష్యమైన మోక్ష సాధనను మళ్లీ జన్మలో కొనసాగిస్తాను. సెలవిక మిత్రులారా' అని నళిని ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. ఈ పోస్టు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ఆలయ ఆవరణ విస్తరణ, సీఎం రేవంత్ ఆదేశాలు



**తెలంగాణ:** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గిరిజన సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి ప్రణాళికలు ఉండాలని, పూజారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 23న ముఖ్యమంత్రి మేడారం సందర్శించి తుది ప్రణాళికకు ఆమోదం తెలపనున్నారు. మహా జాతర కోసం రూపొందించే అభివృద్ధి ప్రణాళికలు పూర్తిగా గిరిజన సంప్రదాయాలు, ఆచారాలను గౌరవించే విధంగా ఉండాలని సూచించారు. శనివారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మేడారం జాతర అభివృద్ధి ప్రణాళికపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సమావేశానికి మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

మేడారం జాతర అభివృద్ధి పనుల రూపకల్పనలో గిరిజన సంప్రదాయాలకు ఏ మాత్రం భంగం కలగకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రణాళికపై తుది నిర్ణయం తీసుకునే ముందు, సమ్మక్క సారలమ్మ పూజారులతో సంప్రదించి, వారి సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా.. ముఖ్యమంత్రి స్వయంగా ఈ నెల 23న మేడారం సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించనున్నారు. అక్కడే పూజారులు, గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశమై తుది ప్రణాళికకు ఆమోదం తెలపనున్నారు. పూజారుల విజ్ఞప్తి మేరకు ఆలయ ఆవరణను మరింత విస్తరించడానికి చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అయితే అమ్మవార్ల గద్దెలను యథాతథంగా ఉంచి, వాటి పవిత్రతకు భంగం కలగకుండా చూడాలన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి సాంకేతిక అంశాలను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో స్థానిక గిరిజన సంప్రదాయానికి అనుగుణంగా ఉండే వృక్షాలను పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జాతరకు వచ్చే భక్తులను స్వాగతించే తోరణాలు సైతం గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని సీఎం రేవంత్ సూచించారు. మేడారం జాతర కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అని రేవంత్ వెల్లడించారు. మేడారం జాతరను మరింత ఘనంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఏ రోజు, ఎక్కడ, ఏ కార్యక్రమం?



**తెలంగాణ:** బతుకమ్మ పండగ సంబరాలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇక రాష్ట్ర ప్రభుత్వం కూడా బతుకమ్మ పండగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండగ నిర్వహించేందుకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నెల 21వ తేదీ నుంచి ఈ నెల 30వ తేదీ వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రకరకాల కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణలో అతిపెద్ద పండగ అంటే అది బతుకమ్మ పండగ . 9 రోజుల పాటు బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ ఆడపడుచులు సిద్ధం అవుతున్నారు. అయితే ఈ బతుకమ్మ రాష్ట్ర పండుగ కావడంతో.. అటు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో బారీ ఎత్తున నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఈ బతుకమ్మ ఏర్పాట్లకు సంబంధించిన షెడ్యూల్‌ను సర్కార్ రిలీజ్ చేసింది. ఈనెల 21వ తేదీన (ఆదివారం) హైదరాబాద్ శివారులో మొక్కలు నాటే కార్యక్రమంతో ఈ బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించనున్నారు. బతుకమ్మ పండగ మొదటి రోజు సాయంత్రం హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల ఆలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్రస్థాయి వేడుకలకు శ్రీకారం చుట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

ఈ నేపథ్యంలోనే ఈ బతుకమ్మ పండగ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ దగ్గరుండి పరిశీలిస్తున్నారు. ఆ తర్వాత ఈనెల 30వ తేదీ వరకు రకరకాల ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. ఈ నెల 22వ తేదీన (సోమవారం) హైదరాబాద్‌లోని శిల్పారామం, మహబూబ్‌నగర్‌లోని పిల్లలమర్రి వద్ద బతుకమ్మ సంబరాలను ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 23వ తేదీన (మంగళవారం) నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో వేడుకలు నిర్వహించనున్నారు. ఈనెల 24వ తేదీన(బుధవారం) రోజున భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంతోపాటు.. కరీంనగర్ సిటీ సెంటర్‌లో వేడుకలు ఏర్పాటు చేస్తారు. ఈనెల 25వ తేదీన(గురువారం) రోజున భద్రాచలం, అలంపూర్ జోగులాంబ ఆలయాల్లో పండగను చేయనున్నారు. ఈనెల 26వ తేదీన (శుక్రవారం) రోజున నిజామాబాద్‌లోని అలీసాగర్.. మెదక్, ఆదిలాబాద్‌లలో బతుకమ్మ సంబరాలు ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. అదే రోజున ఉదయం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో సైకిల్ ర్యాలీని నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఈనెల 27వ తేదీన(శనివారం) రోజున ఉదయం నెక్లెస్ రోడ్‌లో మహిళలతో బైక్ ర్యాలీ.. అదే రోజు సాయంత్రం ఐటీ కారిడార్‌లో బతుకమ్మ కార్నివాల్‌ను ఏర్పాటు చేస్తారు.

ఈనెల 28వ తేదీన(ఆదివారం) హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో 50 అడుగుల బతుకమ్మ.. 10 వేల మందికిపైగా మహిళలతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించాలనే లక్ష్యంగా భారీ వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 29వ తేదీన పీపుల్స్ ప్లాజాలో ఉత్తమ బతుకమ్మ పోటీలు.. స్వయం సహాయక సంఘాలతో కార్యక్రమాలు చేపట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతంలో.. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్, హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు.

చివరగా.. ఈనెల 30వ తేదీన (సోమవారం) రోజున ట్యాంక్‌బండ్‌పై గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్.. వింటేజ్ కార్లతో ర్యాలీ.. బతుకమ్మ లైటింగ్ ప్రదర్శన, జపనీయుల ప్రదర్శన (ఇకెబానా), సెక్రటేరియట్‌పై 3డీ మ్యాప్ లేజర్ షోను ఏర్పాటు చేశారు. మరోవైపు.. ఈనెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బతుకమ్మ ఆర్ట్ క్యాంప్ ఉంటుంది.

# తెలంగాణ రైతులకు నిజంగా ఇది శుభవార్తే



**రైతుల కష్టాలను గుర్తించి, ఈ నెలలో అదనంగా 1.17 లక్షల టన్నుల యూరియాను కేటాయించేం దుకు కేంద్రం అంగీకరించింది. దీంతో ఈ నెలలో రాష్ట్రానికి మొత్తం 2.87 లక్షల టన్నుల యూరియా అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడుతున్నారు.**

రాష్ట్రంలో యూరియా కొరత తీరనుంది. కేంద్రం అదనంగా 1.17 లక్షల టన్నుల యూరియాను కేటాయించడంతో మొత్తం 2.87 లక్షల టన్నులు అందుబాటులోకి రానున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఇప్పటికే 1.44 లక్షల టన్నులు చేరగా.. మిగిలిన యూరియా కూడా త్వరలో రానుంది. తెలంగాణ రైతులకు గుడ్‌న్యూస్. రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతకు త్వరలో తెరపడనుంది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిరంతర ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. రైతుల కష్టాలను గుర్తించి, ఈ నెలలో అదనంగా 1.17 లక్షల టన్నుల యూరియాను కేటాయించేందుకు కేంద్రం అంగీకరించింది. దీంతో ఈ నెలలో రాష్ట్రానికి మొత్తం 2.87 లక్షల టన్నుల యూరియా అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పొలాలకు యూరియా అత్యవసరం కావడంతో, తెల్లవారుజాము నుంచే బారులు తీరి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పలుచోట్ల సరిపడా యూరియా లేకపోవడంతో రైతుల మధ్య ఘర్షణలు కూడా చోటు చేసుకున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీతో పాటు పలు రైతు సంఘాలు ఈ సమస్యపై ఆందోళనలు, నిరసనలు చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ఈ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.

యూరియా సరఫరాపై సమీక్షించిన తర్వాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాము నిరంతరం కేంద్రానికి వినతులు పంపామని తెలిపారు. అంతేకాకుండా.. పలుమార్లు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి సమస్యను వివరించామని పేర్కొన్నారు. ముఖ్యంగా రామగుండం ఎరువుల కర్మాగారం మూసివేతతో రాష్ట్రానికి యూరియా సరఫరాలో ఏర్పడిన ఇబ్బందులను కేంద్రానికి తెలియజేశామని చెప్పారు. ఈ కృషి ఫలితంగానే కేంద్రం సానుకూలంగా స్పందించి అదనపు కేటాయింపులకు అంగీకరించిందని ఆయన వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ నెలకు మొత్తం 2.87 లక్షల టన్నుల యూరియా సరఫరాకు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో ఇప్పటికే 1.44 లక్షల టన్నులు రాష్ట్రానికి చేరుకున్నాయని మంత్రి తెలిపారు. అదనంగా కేటాయించిన దిగుమతి యూరియాలో 60 వేల టన్నులు ప్రస్తుతం రవాణాలో ఉన్నాయని.. ఇవి ఒకటి లేదా రెండు రోజుల్లో వివిధ పోర్టుల నుంచి రాష్ట్రానికి చేరుకుంటాయని ఆయన వివరించారు. రానున్న వారం రోజుల్లో మరో 50 వేల టన్నులు, ఆ తర్వాత మూడు రోజులకు 33 వేల టన్నులు వస్తాయని మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ అదనపు సరఫరాతో యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందని... రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదని మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు.



# రైతుల ఖాతాల్లోకి డబ్బు జమ.. అక్టోబర్ తొలి వారంలోనే ..!

**తెలంగాణ:** రైతులకు రేవంత్ సర్కార్ మరో శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది. ఈ నెలాఖరు నుంచి వరి కోతలు మొదలు కానున్న నేపథ్యంలో.. అక్టోబర్ మొదటి వారం నుంచి రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ ఏడాది ధాన్యం కొనుగోలు ప్రక్రియ నాలుగు నెలల పాటు కొనసాగనుంది. ముఖ్యంగా సన్నధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గతేడాది మాదిరిగానే ఈసారి కూడా క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ అందించాలని నిర్ణయించింది.

రైతుల సౌకర్యం కోసం ఈసారి కొనుగోలు కేంద్రాల సంఖ్యను గణనీయంగా పెంచారు. గత ఖరీఫ్‌లో 7,139 కేంద్రాలు ఉండగా.. ఈసారి వాటి సంఖ్యను 8,332కి పెంచారు. సన్నధాన్యానికి బోనస్ ఇవ్వడం వల్ల సాగు విస్తీర్ణం 60.39 లక్షల ఎకరాల నుంచి 65.96 లక్షల ఎకరాలకు పెరిగింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ ఇప్పటికే వ్యవసాయం, రవాణా, పోలీసులతో సహా ఎనిమిది శాఖలతో సమీక్ష నిర్వహించి కొనుగోళ్ల కార్యాచరణను ఖరారు చేశారు.

గతేడాది ధాన్యం ఉత్పత్తి 146.28 లక్షల టన్నులు కాగా.. ప్రభుత్వం 91.28 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. అయితే ఈ ఏడాది ఉత్పత్తి అంచనా 159.14 లక్షల టన్నులు ఉన్నప్పటికీ.. కొనుగోలు లక్ష్యాన్ని 74.99 లక్షల టన్నులకు పరిమితం చేశారు. రైతుల నుంచి వచ్చే ధాన్యాన్ని సజావుగా కొనుగోలు చేసేందుకు సన్న, దొడ్డు రకాలకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్ణయం రైతుల కష్టాలకు తగ్గ ఫలితం లభించేలా చూస్తుంది. రాష్ట్రంలో అక్కడక్కడా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో.. ధాన్యం నిల్వ, రవాణా విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పౌరసరఫరాల సంస్థ ఆదేశాలు జారీ చేసింది. ప్రతిరోజూ ఉదయం 6 గంటలకల్లా వాతావరణ అంచనాలను జిల్లాలకు, అక్కడి నుంచి కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జులకు, రైతులకు చేరవేయాలని సూచించింది. కేంద్రాల వద్ద ధాన్యం రాశులను తడిచిపోకుండా టార్పాలిన్ కవర్లతో కప్పాలని, తూకం వేసిన సంచులను సైతం కంటైనర్ల వంటి వాటిలో నిల్వ చేసి సురక్షితంగా ఉంచాలని ఆదేశించారు.

# గ్రీన్‌ఫీల్డ్ తరహా రోడ్లు..

## 5,190 కిలోమీటర్ల మేర నిర్మాణం



**తెలంగాణ:** హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో నిర్మించతలపెట్టిన రోడ్ల జాబితాను ప్రభుత్వం సవరించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచన మేరకు రోడ్లు భవనాల శాఖ ఈ మార్పులు చేసింది. గతంలో రూపొందించిన ప్రణాళికలో ప్రాధాన్య క్రమం లేకపోవడం, చిన్నచిన్న రోడ్లను కూడా చేర్చడం వంటి లోపాలను సరిదిద్దడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఆర్‌అండ్‌బీ శాఖ దాదాపు 5,190 కిలోమీటర్ల మేర 373 రోడ్లను 17 ప్యాకేజీలుగా విభజించి నిర్మించాలని ప్రతిపాదించింది. ఈ నివేదికను కేబినెట్ కూడా ఆమోదించింది.

అయితే, తాజా సమీక్షలో ప్యాకేజీల సంఖ్యను 11 లేదా 9కి తగ్గించి ఉమ్మడి జిల్లాలవారీగా ప్రాజెక్టులను చేపట్టాలని నిర్ణయించారు. దీనివల్ల పనుల పర్యవేక్షణ సులభతరం అవుతుందని.. ప్రాజెక్టుల వేగం పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. సవరించిన జాబితాలో రోడ్ల ఎంపికకు కొత్త మార్గదర్శకాలు రూపొందించారు. గతంలో కేవలం 10 కిలోమీటర్ల పొడవున్న రోడ్లను కూడా చేర్చగా.. ఇప్పుడు కనీసం 50 కిలోమీటర్లకు పైగా పొడవున్న రోడ్లను మాత్రమే కారిడార్ పద్ధతిలో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. దీనివల్ల ప్రాజెక్టుల ప్రభావం, నాణ్యత పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ రోడ్లలో అత్యధికంగా రద్దీ ఉండే మార్గాలు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లే రోడ్లు, ప్రముఖ ఆలయాలకు అనుసంధానం చేసే రహదారులను ఎంపిక చేశారు. కొన్నిచోట్ల ఈ రోడ్లను గ్రీన్‌ఫీల్డ్ తరహాలో అంటే పూర్తిగా కొత్తగా నిర్మించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సుమారు రూ.10 వేల కోట్ల వరకు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారు. ఈ వ్యయం భరించడానికి.. ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడానికి హ్యామ్ మోడల్‌ను ఎంచుకున్నారు. ఈ విధానంలో.. రోడ్ల నిర్మాణ ఖర్చులో కొంత భాగాన్ని ప్రభుత్వం, మిగతా భాగాన్ని కాంట్రాక్టర్లు భరిస్తారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నిర్ణీత వ్యవధిలో నెలవారీ వాయిదాలు చెల్లిస్తుంది. ఈ మోడల్ ప్రభుత్వానికి ఒకేసారి భారీ ఆర్థిక భారం పడకుండా ప్రాజెక్టులను చేపట్టడానికి వీలు కల్పిస్తుంది. ప్రస్తుతం సవరించిన నివేదికను కేబినెట్ ఆమోదం కోసం సిద్ధం చేశారు. త్వరలో ఈ నివేదికను సమర్పించి టెండర్ల ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈ మార్పుల వల్ల తెలంగాణలో రోడ్ల నెట్‌వర్క్ మరింత మెరుగుపడి, ప్రజలకు ప్రయాణాలు సౌకర్యవంతంగా మారతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.




# ఓజీ ట్రైలర్ వాయిదా

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న 'ఓజీ' ట్రైలర్ వాయిదా పడింది. ఫ్యాన్ బాయ్ సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించిన ప్రతిష్మాత్మక చిత్రం 'ఓజీ' ట్రైలర్‌ని ఆదివారం విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించగా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ ట్రైలర్‌ని ఆదివారం సాయంత్రం జరిగే 'ఓజీ కన్సర్ట్' ఈవెంట్లో రిలీజ్ చేస్తామని మేకర్స్ తాజాగా ప్రకటిస్తూ గబ్బర్‌సింగ్‌లోని పవన్ డైలాగ్ వీడియో షేర్ చేశారు. దీంతో మెగా ఫ్యాన్స్ హర్ట్ అయ్యారు. ఫ్యాన్స్ మనోభావాలను ఇలా ఆడుకోవడం బాగోలేదంటూ నిర్మాణ సంస్థపై కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఆరేయ్ పాపం రా, మట్టికొట్టుకుపోతార్రా, ఇంకెందుకు రిలీజ్ రోజు థియేటర్లలో వేయండి సరిపోతుంది, ఇది ముందే ఊహించాంలే, మిమ్మల్ని ఏం చేసినా తప్పులేదు' అంటూ రకరకాల కామెంట్లతో తమ ఫ్రస్టేషన్‌ని చూపిస్తున్నారు పవన్ కళ్యాణ్ అభిమానులు.

ఈ హైప్‌తో చచ్చిపోయేలా ఉన్నామంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్ సినిమాపై అంచనాల్ని భారీగా పెంచేయగా.. 'ఫైర్ స్ట్రోమ్', 'సువ్వి సువ్వి', 'గన్స్ అండ్ రోజెస్' పాటలు చార్ట్ బస్టర్స్‌గా నిలిచాయి. రీసెంట్ గా రిలీజ్ అయిన వాషి యో వాషి పాట గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. జపనీస్ బాషలో పవన్ పలికిన డైలాగులు సోషల్‌మీడియాని ఊపేస్తున్నాయి.

'ఓజీ' సినిమా ప్రమోషన్స్ చూస్తుంటే దిమ్మ తిరిగిపోతుంది. అసలు ఒక్క ప్రెస్ మీట్ కానీ, ఇంటర్వ్యూ గానీ లేకుండానే మేకర్స్ చేస్తోన్న ప్రమోషన్లు చూసి ఇండస్ట్రీ మొత్తం ముక్కున వేలేసుకుంటోంది. కేవలం సోషల్‌మీడియా ద్వారా తాజా పోస్టర్లు, అప్‌డేట్స్ ఇస్తూ హైప్ విపరీతంగా పెంచేస్తున్నారు. సాధారణంగా ఎంత పెద్ద సినిమా అయినా కూడా రిలీజ్‌కి పది రోజుల ముందే ట్రైలర్ రిలీజ్ చేస్తుంటారు. కానీ ఓజీ విషయంలో సస్పెన్స్ మెయింటైన్ చేస్తూ ఫ్యాన్స్‌లో క్యూరియాసిటీని విపరీతంగా పెంచేశారు. అయితే ఆదివారం ఉదయం ట్రైలర్ రిలీజ్ చేస్తామని ప్రకటించి ఇప్పుడు మాట తప్పడంతో మేకర్స్‌ని నెటిజన్లు ఏకిపారేస్తున్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఓజీ కన్సర్ట్ పేరుతో భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమంలోనే 'ఓజీ' ట్రైలర్‌ని కూడా రిలీజ్ చేయనున్నారు. మరోవైపు 'ఓజీ' టిక్కెట్ల రేట్లు పెంపుతో పాటు ప్రీమియర్ షోలు, బెనిఫిట్ షోలకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అనుమతి ఇవ్వడంతో 'ఓజీ' తొలిరోజు భారీ కలెక్షన్లు రాబట్టేందుకు సిద్ధమైంది.


# 600 మంది డ్యాన్సర్లతో మాస్ సాంగ్..



నందమూరి బాలకృష్ణ అంటేనే మాస్‌కి మరోపేరు. అందుకే ఆయన్ని గాడ్ ఆఫ్ మాసెస్ అని ముద్దుగా పిలుచుకుంటారు అభిమానులు. ఇటీవల కాలంలో వరుస హిట్లు కొడుతూ బాక్సాఫీస్‌కి పూనకాలు తెప్పిస్తున్నాడు బాలయ్య. ఈ ఏడాది సంక్రాంతికి 'డాకు మహరాజ్'తో బ్లాక్‌బస్టర్ అందుకున్న ఆయన ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ 2'లో నటిస్తున్నారు. సింహా, లెజెండ్, అఖండ చిత్రాలతో వీరిద్దరి కాంబోలో సూపర్‌హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. బాలయ్య మాస్ హీరో అయితే.. బోయపాటి మాస్ డైరెక్టర్. వీరిద్దరు కలిశారంటే బాక్సాఫీస్‌కి దబిడి దిబిడే. అందుకే ఈ కాంబోలో మూవీ వస్తుందంటే నందమూరి అభిమానులే కాదు కామన్ ప్రేక్షకులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ప్రస్తుతం వీరి కాంబినేషన్లో వస్తోన్న నాలుగో చిత్రం 'అఖండ 2'. గతంలో వచ్చిన సూపర్‌హిట్ మూవీ 'అఖండ'కి ఇది సీక్వెల్‌గా తెరకెక్కుతోంది. ఇందులో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా కాగా, ఆది పినిశెట్టి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట సంయుక్తంగా నిర్మిస్తుండగా బాలకృష్ణ చిన్న కుమార్తె ఎం.తేజస్విని సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు.

'అఖండ 2' షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఇప్పటికే యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు కీలక సన్నివేశాలు చిత్రీకరణ పూర్తయింది. తాజాగా ప్రత్యేకంగా వేసిన సెట్‌లో 600 డ్యాన్సర్లతో భాను కొరియాగ్రఫీలో బాలకృష్ణపై మాస్ సాంగ్‌ని షూట్ చేస్తున్నారు. తన మ్యూజిక్‌తో 'అఖండ' విజయానికి కీలకమైన తమన్ సీక్వెల్‌కి కూడా సంగీతం అందిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే బాలయ్య కోసం ఆయన ఓ మాస్ ట్యూన్‌ని సెట్ చేశారు. బాలకృష్ణ మాస్ మూమెంట్స్‌తో తమన్ స్వరాలతో సాంగ్ అదిరిపోతుందని యూనిట్ చెబుతోంది. ఈ సాంగ్ థియేటర్లలో కచ్చితంగా అలరిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై అంచనాల్ని భారీగా పెంచేసింది. బాలకృష్ణ 'అఖండ'కు మించి ఇందులో మరింత ఉగ్రరూపంలో కనిపించనున్నారు.

ఈ చిత్రాన్ని దసరా సందర్భంగా ఈ నెల 25న విడుదల చేస్తామని మేకర్స్ చాలాకాలం క్రితమే అనౌన్స్ చేశారు. అయితే షూటింగ్ ఆలస్యం కావడంతో వాయిదా వేశారు. తాజాగా వినిపిస్తోన్న టాక్ ప్రకారం 'అఖండ 2'ని డిసెంబర్‌లో గానీ, సంక్రాంతికి గానీ రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఇటీవల నిమ్మకూరులో పర్యటించిన బాలయ్య 'అఖండ 2' డిసెంబర్లో రిలీజ్ అయ్యే అవకాశముందని చెప్పారు. గతంలో 'అఖండ' కూడా డిసెంబర్ నెలలో వచ్చి బ్లాక్‌బస్టర్ కావడంతో ఆ సెంటిమెంట్ 'అఖండ 2'కి కూడా కలిసొస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. దసరా రేసు నుంచి బాలయ్య తప్పుకోవడంతో పవన్ కళ్యాణ్ 'ఓజీ'లో సింగిల్‌గా వస్తున్నారు. నందమూరి బాలకృష్ణ చేతిలో మరో రెండు ప్రాజెక్టులు ఉన్నాయి. గోపీచంద్ మలినేనితో ఓ హిస్టారికల్ మూవీ చేయనున్న ఆయన, క్రిష్ జాగర్లమూడితో 'ఆదిత్య 369' సీక్వెల్ ప్లాన్ చేస్తున్నారు.



# చిన్నప్పుడు అనాథాశ్రమంలో ఉన్నా..

'హలో'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి చిత్రలహరి, రణరంగం చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది మలయాళ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ . మలయాళ స్టార్ డైరెక్టర్ ప్రియదర్శన్, అలనాటి హీరోయిన్ లిస్సి దంపతులకు జన్మించిన కళ్యాణి ప్రియదర్శన్ న్యూయార్క్‌లో ఆర్కిటెక్చర్ డిగ్రీ చేసింది. ఇండియా వచ్చాక నటనపై ఆసక్తితో తన డిగ్రీని పక్కనబెట్టి యాక్టింగ్‌లో శిక్షణ తీసుకుంది. అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన జర్నీని మొదలుపెట్టి పలు చిత్రాల్లో నటించింది. ఆమె నటించిన మలయాళ చిత్రం 'ఆంటోనీ' తెలుగులోనూ మంచి విజయం అందుకుంది. తాజాగా ' లోక చాప్టర్ 1 : చంద్ర'తో ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చిన ఆమె అద్భుత నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. 'చంద్ర' పాత్రలో ఒదిగిపోయిన కళ్యాణి సాధారణ కమర్షియల్ పాత్రలకు భిన్నంగా ఫైట్స్ చేసి తనలోని మరో కోణాన్ని చూపించింది. ఎమోషన్స్, యాక్షన్ సీన్స్‌లో అద్భుతంగా నటించి ఇండియన్ తొలి సూపర్ ఉమెన్ హీరోగా నిలిచింది. ఈ నేపథ్యంలోనే వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ తన కెరీర్, వ్యక్తిగత జీవితం గురించి అనేక విశేషాలు షేర్ చేసుకుంది.

'మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నైలో పుట్టి పెరిగా. అమ్మానాన్న ఇండస్ట్రీకి చెందినవారు కాబట్టి చిన్నప్పుడు సెలవులు వస్తే వాళ్లతో కలిసి షూటింగులకి వెళ్లేదాన్ని. అప్పుడే నాకు సినిమాలపై ఆసక్తి పెరిగింది. చదువు పూర్తయ్యాకే సినిమాల్లోకి రావాలని నాన్న గట్టిగా చెప్పడంతో న్యూయార్క్‌లో ఆర్చిటెక్చర్ కోర్సు పూర్తి చేసి ఆ తర్వాత ఇండస్ట్రీలో అడుగుపెట్టా. అలా 2017లో 'హలో' అనే తెలుగు చిత్రంలో హీరోయిన్‌గా అవకాశమొచ్చింది. ఇప్పటివరకు నేను సరదా పాత్రలే చేయగా.. 'కొత్తలోక'లో మొదటిసారి యాక్షన్ సీక్వెన్స్ చేశారు. ఈ సినిమా కోసం ఆర్నెల్లు ట్రైనింగ్ తీసుకున్నాను. ఇండస్ట్రీలో కొనసాగాలంటే శరీరాకృతి మెయింటైన్ చేయాలి. అందుకే ఫిట్‌గా ఉండేందుకు రోజూ గంటన్నరసేపు ఎక్సర్‌సైజ్ చేస్తా. అరగంట సేపు గోల్ఫ్ ఆడతాను. సినీ ఇండస్ట్రీలో నాకు దుల్కర్ సల్మాన్ బెస్ట్ ఫ్రెండ్. ఐదేళ్ల క్రితం మేమిద్దరం కలిసి 'వరణే అవశ్యముంద్' చిత్రంలో నటించాం. అప్పటినుంచి మంచి స్నేహితులయ్యాం. నాకు ఏ కష్టమొచ్చినా, సలహా కావాలన్నా మొదటి ఫోన్ దుల్కర్ సల్మాన్‌కే చేస్తాం. మేమిద్దరం కలిశామంటే చిన్నపిల్లల్లా మారిపోయి అల్లరి చేస్తుంటాం' మా పూర్వీకులది కూర్గ్ ప్రాంతం. నాకు ఖాళీ దొరికితే అక్కడికి వెళ్లి కాఫీ తోటల్లో ఎంజాయ్ చేస్తుంటా. విదేశాల్లో అయితే సియోల్ ప్రాంతం చాలా ఇష్టం. అక్కడికి మళ్లీ మళ్లీ వెళ్లాలనిపిస్తుంటుంది. నాకు ఫుడ్ అంటే చాలా ఇష్టం. కళ్లముందు ఐటెమ్స్ కనిపించాయంటే అస్సలు ఆగలేను. ఫ్రెండ్స్‌తో బయటికి వెళ్తే బిర్యానీ, పానీపూరీ కుమ్మేస్తా. అరటిపండు పాయసం అంటే చాలా ఇష్టం. నా దృష్టిలో అందం అంటే పైకి కనిపించేది కాదు. ఆత్మవిశ్వాసమే అసలైన అందం. నా ఫేవరెట్ హీరోయిన్స్ సాయిపల్లవి, మంచు వారియర్, శోభన, అలియాభట్. నాకు ఓ తమ్ముడు ఉన్నాడు. వాడిపేరు సిద్దార్థ్. ఎంత ఆస్తి ఉన్నా జీవితం విలువ తెలియాలన్న ఉద్దేశంతో అమ్మానాన్న మా ఇద్దరిని చిన్నతనంలో వియత్నాంలోని ఓ అనాథాశ్రమంలో ఉంచారు. అక్కడ అనాథ పిల్లలతో కలిసి ఉంటూ వాళ్లు తినే ఆహారమే తిన్నాం. నేలపైనే పడుకున్నాం. ఆ అనుభవం జీవితం విలువ ఏంటో నేర్పించింది' అని చెప్పుకొచ్చింది కళ్యాణి ప్రియదర్శన్.

# కొత్త జోనర్‌లోకి ఎంట్రీ!



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని త్వరలో 'ఆంధ్రా కింగ్' మూవీతో ప్రేక్షకుల్ని అలరించేందుకు రాబోతున్నాడు. ఇటీవల కాలంలో సరైన హిట్ లేని రామ్ తాజా చిత్రంపై భారీ ఆశలు పెట్టుకున్నాడు. ఇందులో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటిస్తుండటంతో ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగాయి. ఈ చిత్రం తర్వాత రామ్ చేయబోయే ప్రాజెక్టుపై తాజాగా క్లారిటీ వచ్చింది. రామ్ ఇప్పటివరకు లవ్, యూత్, ఫ్యామిలీ, యాక్షన్ జోనర్లో మాత్రమే నటించగా తొలిసారి హారర్ జోనర్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఆర్కా మీడియా వర్క్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న ఈ సినిమాకు కిశోర్ అనే కొత్త దర్శకుడు పరిచయం కానున్నాడు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ దశలో ఉన్న ఈ ప్రాజెక్ట్, అన్నీ అనుకున్నట్లే జరిగితే వచ్చే ఏడాది ఆరంభంలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రస్తుతం తెలుగులో హారర్ జోనర్ నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తోన్న సంగతి తెలిసిందే. చానాళ్లుగా హిట్ లేని బెల్లంకొండ శ్రీనివాస్ ఇటీవల 'కిష్కింధపురి' అనే హారర్ చిత్రంతో వచ్చి సూపర్‌హిట్ అందుకున్నాడు. ఈ చిత్రం కేవలం మూడు రోజులోనే బ్రేక్ ఈవెన్ సాధించి లాభాల్లోకి ఎంటరైంది. ఈ నేపథ్యంలోనే రామ్ కూడా హారర్ జోనర్ తనకు కలిసొస్తుందని నమ్ముతున్నాడట 2006లో 'దేవదాస్' సినిమాతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన రామ్, మొదటి సినిమాతోనే మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేశాడు. ఆ తర్వాత 'జగడం', 'మస్కా', 'రెడీ' లాంటి చిత్రాలతో యూత్ హీరోగా పేరుపొందాడు. 2011లో వచ్చిన 'కందిరీగ' ఆయన కెరీర్ టర్నింగ్ పాయింట్‌గా మారింది. ఆ తర్వాత 'ఎందుకంటే ప్రేమంటా', 'ఒంగోలు గిత్త', 'పండగా చేస్కో' చిత్రాలతో ఓ మోస్తరు హిట్లు అందుకున్నాడు. 2019లో విడుదలైన 'ఇస్మార్ట్ శంకర్' రామ్ కెరీర్‌లో మాస్ ఇమేజ్ పెంచిన బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీనికి పూరీ జగన్నాథ్ దర్శకుడు. ఆ తర్వాత 'రెడ్', 'ది వారియర్', 'స్కంద' వంటి చిత్రాల్లో యాక్షన్ యాంగిల్‌ని చూపించినా ప్రేక్షకులు పట్టించుకోలేదు.

ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాలో రామ్ కొత్త లుక్‌లో కనిపించబోతున్నారని సమాచారం. స్టైలిష్‌గా, మాస్ పంచ్‌లతో నిండిన ఈ సినిమా పొలిటికల్ టచ్‌తో సాగేలా తెరకెక్కుతుందని టాక్. అందుకే ఆంధ్రా కింగ్ సినిమా రామ్ కెరీర్‌లో మరో మైలురాయిగా మారబోతుందని అభిమానులు నమ్ముతున్నారు. ఈ చిత్రం కోసం రామ్

ఓ పాట రాసి స్వయంగా పాడటం విశేషం. ఈ మూవీలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గ కాగా.. ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తోందని టాలీవుడ్ కోడై కూస్తోంది. గతంలోనూ రామ్‌పై అనేకసార్లు డేటింగ్ వార్తలొచ్చినా ఆయన కొట్టిపారేశారు.

# సెన్సేషనల్ రికార్డ్..

యంగ్ హీరో తేజ సజ్జా వరుస విజయాలతో ఓవర్సీస్‌లో అరుదైన రికార్డ్ సాధించాడు. హనుమాన్ తర్వాత తాజాగా విడుదలైన మిరాయ్ కూడా 2.5 మిలియన్ డాలర్స్ వసూళ్లు రాబట్టింది. దీంతో ప్రభాస్ (సలార్, కల్కి), ఎన్టీఆర్ దేవర)ల సరసన తేజ నిలిచాడు. వరుసగా రెండు సినిమాలతో ఈ మార్క్ దాటిన మూడో హీరోగా గుర్తింపు తెచ్చుకున్నాడు. పాన్ ఇండియా రేంజ్‌లో దూసుకెళ్తున్న తేజ, భారీ బడ్జెట్లు, స్టార్ డైరెక్టర్ల అవసరం లేకుండానే కంటెంట్‌తోనే స్టార్ రేంజ్ వసూళ్లు సాధించగలమని నిరూపించాడు. యంగ్ హీరో తేజ సజ్జా హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ' మిరాయ్ ' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా



ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. ఈ మూవీలో రితికా నాయక్, మంచు మనోజ్, శ్రియ, జగపతిబాబు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. పాన్ ఇండియా చిత్రంలో రిలీజైన 'మిరాయ్' ఫస్ట్ డే ప్రపంచవ్యాప్తంగా రూ.27.2 కోట్లు వసూలు చేసింది. ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ మూవీ ఫస్ట్ వీక్‌లో రూ.112.10 కోట్లు వసూలు చేసింది. రెండో వారంలోనూ తన ప్రభావం చూపిస్తూనే ఉంది. ఇందులో తేజ, మంచు మనోజ్ యాక్టింగ్,, ఇద్దరి మధ్య వచ్చే యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్‌కి ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. 'మిరాయ్' తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఓవర్సీస్‌లోనూ దుమ్మురేపుతోంది. నార్త్ అమెరికాలో తాజాగా 2.5 మిలియన్ డాలర్ క్లబ్‌లోకి ఎంటరై అరుదైన ఘనతని అందుకుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. యూఎస్ బాక్సాఫీస్ వద్ద 'మిరాయ్' దూసుకుపోతోందని, ప్రేక్షకుల ప్రేమ, అభిమానంతో నార్త్ అమెరికాలో 2.5 మిలియన్ డాలర్ల కలెక్షన్లు దాటి 3 మిలియన్ డాలర్ల మార్క్ దిశగా పయనిస్తున్నామని మేకర్స్ ప్రకటించారు. ఈ మార్క్‌తో తేజ సజ్జా అరుదైన రికార్డుని తన ఖాతాలో వేసుకోవడమే కాకుండా ప్రభాస్ జూనియర్ ఎన్టీఆర్‌ల సరసన నిలిచాడు. సలార్, కల్కి చిత్రాలతో ప్రభాస్ ఓవర్సీస్ బ్యాక్ టు బ్యాక్ 2.5 మిలియన్ డాలర్ల కలెక్షన్లు రాబట్టాడు. ఇక జూనియర్ ఎన్టీఆర్ కూడా ఆర్ఆర్ఆర్, దేవర చిత్రాలతో ఈ ఘనత అందుకున్నాడు. ఇప్పుడు యంగ్ హీరో అయిన తేజ కూడా ఆ రికార్డును అందుకోవడం విశేషం. గతంలో ' హనుమాన్ ' చిత్రం ఓవర్సీస్‌లో 2.5 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువగా వసూళ్లు రాబట్టగా ఇప్పుడు 'మిరాయ్' కూడా ఆ మార్క్ దాటింది. బ్యాక్ టు బ్యాక్ హిట్లతో తేజకి ఓవర్సీస్ మార్కెట్ భారీగా పెరిగిందని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. సినీ ఇండస్ట్రీని దశాబ్దాలుగా ఏలుతోన్న పెద్ద పెద్ద స్టార్లకే సాధ్యం కాని రికార్డును ఓ యంగ్ హీరో అందుకోవడం విశేషమనే చెప్పాలి. సరైన కంటెంట్ ఉంటే హీరో ఎవరన్నది పట్టించుకోమని 'మిరాయ్' ద్వారా ప్రేక్షకులు టాలీవుడ్‌కి ఓ క్లారిటీ ఇచ్చినట్లయింది.

# మీ అక్కని అవమానిస్తే స్పందించవా..

తెలుగు సినీ ఇండస్ట్రీలో మంచు లక్ష్మి , సీనియర్ జర్నలిస్టు వివాదం రోజుకో మలుపు తిరుగుతోంది. మంచు లక్ష్మి స్వీయ నిర్మాణంలో ఆమె తండ్రి మోహన్‌బాబుతో కలిసి నటించిన 'దక్ష' సినిమా ప్రమోషన్ ఇంటర్వ్యూలో సీనియర్ సినీ జర్నలిస్ట్ వీఎస్ఎన్ మూర్తి వేసిన ప్రశ్నపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మీరు 50 ఏళ్లకు దగ్గరవుతోన్న మహిళ, 12 ఏళ్ల కూతురు ఉండి ఇలాంటి డ్రెస్సులు వేసుకోవడంపై మీరెలా స్పందిస్తారని జర్నలిస్టు అడగ్గా..



'ఇలాంటి ప్రశ్న అడగడానికి మీకెంత ధైర్యం. ఇదే ప్రశ్న మహేశ్‌బాబుని అడగ్గలరా.. మీకు మహిళలంటే అంత చులకనా... జర్నలిస్టు అయిండి ఇలాంటి ప్రశ్న వేస్తే మిమ్మల్ని చూసి జనాలు కూడా నేర్చుకుంటున్నారు' అంటూ మంచు లక్ష్మి లైఫ్ట్ అంట్ రైట్ ఇచ్చి పడేసింది. అంతటితో ఆగకుండా ఆయనపై ఫిల్మ్ ఛాంబర్‌కి ఫిర్యాదు చేసింది. ఆ జర్నలిస్ట్ తనను బాడీ షేమింగ్ చేశాడని, తనను అవమానించేలా, తన ఆత్మస్థైర్యం దెబ్బతినేలా ప్రశ్నలు వేశాడని, ఆయనపై కఠినచర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదులో కోరారు. ఈ విషయంలో మంచు లక్ష్మికి చాలమంది సపోర్ట్ చేస్తున్నారు.

అప్పట్లో మా అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేష్ మీడియాతో ఎందుకులే అని కేసులు తీసేశారు. ఇప్పుడు నేను ఇదే మా అసోసియేషన్ ను అడుగుతున్నా. మంచు లక్ష్మి గురించి నీచంగా మాట్లాడిన జర్నలిస్టుపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు. మా ప్రెసిడెంట్‌గా ఉన్న మంచు విష్ణు ఏం చేస్తున్నాడు. ఆయన అక్కకే ఇలాంటి పరిస్థితి వస్తే మిగతా వాళ్ల పరిస్థితి ఏంటి?. మంచు లక్ష్మి ఫిర్యాదు చేసినా ఫిల్మ్ ఛాంబర్ ఇప్పటివరకు స్పందించలేదు. గతంలో సమంత, నాగచైతన్య గురించి వేణుస్వామి ఏదో అంటే జర్నలిస్టులు కంప్లైంట్ చేసి ఆయన క్షమాపణలు చెప్పేవరకు ఊరుకోలేదు. మరో సందర్భంలో యాంకర్ సుమతో క్షమాపణలు చెప్పించుకున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,